జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 193 విశాఖపట్నం | మంగళవారం 14 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

### ఉద్యోగ సమస్యలపై...

# రంగంలోకి జగన్



అమరావతి,: రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యోగుల్లో ఉన్న అసంతృప్తులు చల్లార్చేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రంగం లోకి దిగుతున్నారు. ఇప్పటి వరకూ ఉద్యోగులకు సంబంధించి పీఆర్సీ విషయంలో తప్ప రెండో సారి ఉద్యోగ సంఘాలతో సీఎం జగన్ కూర్చున్న పరిస్థితి లేదు. అయితే, రాష్ట్రంలో ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య అంతరం రోజురోజుకూ పెరిగి పోతోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం జగన్ వాటికి చెక్ పెట్టేలా అడుగులు వేస్తున్నారు. మరో ఏడాదిలో ఎన్నికలకు కూడా వెళ్లాల్సి ఉండటం, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపట్ల తామెప్పుడూ సానుకూలంగా ఉంటామని ఆయన ఇప్పటికే ప్రకటించడం వంటి వాటి నేపథ్యంలో సీఎం జగన్ నిర్ణయం కీలక మలుపుగా మారనుంది. సీఎం జగన్ నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలు కూడా స్వాగతిస్తున్నాయి. ఇప్పటి వరకూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, మంత్రుల కమిటీ, సీఎస్ వంటి వారితో ఉద్యోగ సంఘాలు చర్చలు జరిపి తమ అసంతృప్తిని వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈక్రమంలోనే ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై ఎటువంటి స్పష్టత రాలేదని ఉద్యోగ సంఘాలు ఆరోపించాయి. అంతేకాకుండా ఈనెల 9వ తేదీ నుండి ఉద్యమ కార్యాచరణకు దిగాయి.

ఈనేపథ్యంలోనే రాష్ట్రంలోని ప్రతిపక్షాలు కూడా తలోచేయి వేసి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. కాగా, ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని పదే పదే చెబుతూ వస్తున్న సీఎం జగన్ తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ఒక నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించుకుంటున్నారు.

ఈనెల 16వ తేదీన ఉద్యోగులకు సంబంధించిన బకాయిలపై ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను అదేరోజు చెల్లించేందుకు కూడా సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఈక్రమంలోనే ఉద్యోగుల సమస్యలపై మార్చి 16న ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో పీఆర్సీ బకాయిలు తదితర అంశాలపై అధికారులు, సలహాదారులతో మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, బుగ్గన రాజేంద్రనాథ్ కసరత్తు చేస్తున్నారు.

# వెనక్కి తగ్గేదేలే..

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంపై క్లారిటీ ఇచ్చిన కేంద్రం..




విశాఖపట్నం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంలో పునరాలోచన లేదని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ప్రైవేటీకరణలో భాగంగా కార్మికులను ఒప్పించే ప్రయత్నంలో ఉన్నట్టు తెలిపిన కేంద్రం.. ఉద్యోగ, కార్మిక సంఘాలతో ప్లాంట్ యాజమాన్యం చర్చలు జరుపుతున్నట్టు తెలిపింది. ఉద్యోగుల ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం మార్చుకుంటారా అని తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్రం జవాబిచ్చింది. ఇప్పటికే తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించే ప్రతిపాదనేదీ లేదని కేంద్ర సహాయ మంత్రి ఫగ్గన్ కులస్తే స్పష్టంచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంలో పునరాలోచన లేదని జవాబులో తెలిపారు. ఈ విషయంలో కార్మికులను ఒప్పించే ప్రయత్నంలో ఉన్నట్టు వివరించారు. ఇప్పటికే ఉద్యోగ, కార్మిక సంఘాలతో ప్లాంట్ యాజమాన్యం చర్చిస్తోందని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయానికి ప్లాంట్ ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో.. గతంలో తీసుకున్న నిర్ణయమే ఫైనల్ అని దానిని మార్చే ప్రసక్తే లేదని కేంద్రం పేర్కొంది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్ వివాదం మరోసారి తెరపైకి వచ్చినట్లయింది.



## మోదీ పాలనలో ప్రజాస్వామ్యం లేదు..

### కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆగ్రహం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ పాలనలో న్యాయశాస్త్ర నియమాలను తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యం కూనీ అవుతున్నదని ఆయన మండిపడ్డారు. అదానీ అంశంపై విపక్షాల ఆందోళనలతో ఉభయసభలు మధ్యాహ్నానికి వాయిదా పడిన అనంతరం ఖర్గే పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశాన్ని నియంతృత్వ ధోరణితో నడిపిస్తున్నదని, పైగా ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటారని ఖర్గే ఎద్దేవా చేశారు. గౌతమ్ అదానీ స్టాక్స్ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కోసం తాము డిమాండ్ చేస్తున్నామని, అయితే తాము ఆ అంశాన్ని లేవనెత్తినప్పుడల్లా మైకులు కట్ చేస్తున్నారని, దాంతో గందరగోళం నెలకొనడం సభను వాయిదా వేయడం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.

# ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ అవార్డు



ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఘనంగా జరిగింది. 95వ ఆస్కార్ అవార్డు వేడుకల్లో 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రం ఏకంగా ఏడు అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి అవార్డులు ఆ చిత్రానికే వరించాయి. ఆ తర్వాత 'ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్' చిత్రానికి నాలుగు అవార్డులు వచ్చాయి. 'ది వేల్' రెండు కేటగిరిల్లో ఆస్కార్ సొంతం చేసుకుంది. మరోవైపు, మన దేశం నుంచి నామినేట్ అయిన 'ఆర్ఆర్ఆర్' ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు'పాటకు ఆస్కార్ దక్కింది. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగం నుంచి 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' అవార్డును సొంతం చేసుకుంది.

**ఆర్ఆర్ఆర్ టీమ్ కు జగన్ శుభాకాంక్షలు..**

ఏపీ ముఖ్యమంత్రి జగన్ ట్విట్టర్ ద్వారా అస్కార్ అవార్డు గెలుచుకున్న ఆర్ఆర్ఆర్ టీమ్ ను అభినందించారు.. "తెలుగుజెండా ఎగురుతోందని అన్నారు. మన తెలుగు పాటకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించడం పట్ల ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు. రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, కీరవాణిలు ఈ ఘన విజయానికి అర్హులని అన్నారు. వీరితో పాటు పాట రచయిత చంద్రబోస్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, ఇతర టీమ్ సభ్యులకు అభినందనలు " తెలిపారు.

# పార్లమెంటులో గందరగోళం..

## ఉభయసభలు నేటికి వాయిదా



న్యూఢిల్లీ: పార్లమెంటు ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. రెండు విడతల బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభంకాగానే అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేక ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. దాంతో పార్లమెంటు ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. ఈ పరిస్థితుల్లో విపక్షాలను బుజ్జగించి సభలు సజావుగా సాగేలా చూడాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. లండన్‌లో చేసిన వ్యాఖ్యలకుగానీ రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ ఎదురుదాడికి దిగింది. కేంద్ర మంత్రులు, ఎంపీలు రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ ఆందోళనకు దిగారు. ఈ పరిణామాలు మధ్య పార్లమెంటు ఉభయసభలు ముందుగా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదాపడ్డాయి. ఆ తర్వాత సభలు ప్రారంభమైనప్పటికీ మళ్లీ అదే పరిస్థితి రిపీట్ అయ్యింది. దాంతో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ సభలను నేడు ఉదయం 11 గంటల వరకు వాయిదా వేశారు.

## అదానీ వివాదంపై.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ నిరసన



న్యూఢిల్లీ: వ్యాపారవేత్త అదానీ వివాదంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సోమవారం బీజేపీ పాలిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, అస్సాం, జమ్ముకశ్మీర్‌తోపాటు చండీగఢ్‌లో భారీ ర్యాలీలు నిర్వహించింది. అదానీ గ్రూప్ ఆర్థిక అవకతవకలపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌పై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జేపీసీ)తో దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అస్సాం, చండీగఢ్‌లో చలో రాజ్‌భవన్‌కు పిలుపునిచ్చింది. దీంతో రాజ్‌భవన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సోమవారం అదానీ అంశాన్ని లేవనెత్తింది. అలాగే దీనిపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ స్థాయిలో నిరసన చేపట్టింది.

## 'నా ముఖం అదానీ మాదిరిగా ఉందా?'.. : తేజస్వీ యాదవ్



పాట్నా: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రైడ్స్‌పై బీహార్ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సోమవారం స్పందించారు. లాండ్ ఫర్ జాబ్స్ స్కామ్, మనీలాండరింగ్ ఆరోపణలపై తమ నివాసాల్లో శనివారం జరిపిన తనిఖీల్లో కోటి నగదు, రూ.600 కోట్ల విలువైన ఆర్థిక నేరాలను గుర్తించినట్లు ఈడీ ప్రకటించడంపై మీడియాతో ఆయన మాట్లాడారు. 'సీబీఐ, ఈడీ గందరగోళంలో పడ్డాయా? లేక నా ముఖం అదానీ మాదిరిగా ఉందా? అని ప్రశ్నించారు. 'నేను నిజమైన అదానీనా' అని ఎద్దేవా చేశారు. తనిఖీలు నిర్వహించిన ఈడీ అనంతరం సీజ్ చేసిన జాబితాను బహిర్గతం చేయాలని తేజస్వి యాదవ్ డిమాండ్ చేశారు. 'నా ఇంటి నుంచి కోట్లలో డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారు. ఆ జాబితాను బయట పెట్టాలని నేను సవాల్ చేస్తున్నా. లేక పోతే ఆ జాబితాను నేనే వెల్లడిస్తా' అని పాట్నాలో మీడియాతో అన్నారు. కాగా, రైడ్స్ అనంతరం రూ.600 కోట్ల ఆర్థిక నేరాలను గుర్తించినట్లు ఈడీ చేసిన ఆరోపణలను తేజస్వి యాదవ్ ఖండించారు. ఇది తప్పుడు ప్రచారమని అన్నారు. స్టాక్ మార్కెట్ మానిప్యులేషన్, కార్పొరేట్ మోసాలకు సంబంధించిన ఆరోపణలున్న గౌతమ్ అదానీ గురించి ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. 'నేనే అసలు అదానీ అన్నట్లుగా దర్యాప్తు ఏజెన్సీలు వెంబడిస్తున్నాయి. సీబీఐ, ఈడీ గందరగోళంలో పడ్డాయా? లేక అదానీతో నా ముఖం పోలి ఉందా?' అని ప్రశ్నించారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# ఇండియన్ యమగుచి, కరాటే భీష్మ, హాన్షి టి.వి.రమణ కు ఘన సన్మానం



చీరాల, మార్చి13, ప్రజాపాలన : దేశంలో అత్యంత అరుదైన ఘనత అయిన బ్లాక్ బెల్ట్ ఎనిమిదో డాన్ అవార్డు ను సాధించిన, చీరాల వాసి కరాటే భీష్మ, హాన్షి టి.వి.రమణ కు ఘన సన్మానం జరిగింది. జీవితాన్ని యుద్ధకళలకే అంకితం చేసి, యుద్ధకళల అభివృద్ధికి చేస్తున్న కృషికి, చిలకలూరిపేటలో జరిగిన, అంతరాష్ట్ర కరాటే పోటీల వేదికపై, రమణకు ప్రశంసలు వెల్లువెత్తాయి. కరాటే పోటీలలో రమణ శిష్యులైన, కాత్యా యనీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పతకాల పంట పండించి,నిర్వాహకులను నివ్వెర పోయేలా చేశారు. చిలకలూరిపేటలో జరిగిన జవ హర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఇంటర్ స్టేట్స్ ఇన్విటేషనల్ పోటీల యందు, శాస్త్రీయ సంగీత కళాకారిణి శ్రీమతి తోట.కాత్యాయిని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీరాల, వేటపాలెం, పర్చూరు డోజోల విద్యార్థులు అవ్వారు.హనుప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం దేవన,యమ్. ఎల్లా ప్రసాద్, లింగి శెట్టి.చక్రి సాయి, తులసి. హేమవసంత్, కిష్టంశెట్టి. దిగ్విజయ్, ఏ.పవన్ కళ్యాణ్ లు తమ తమ వెయిట్ కేటగిరి లలో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, మెమెంటోన్ సాధించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్స్ బి.రాజ, షేక్. షకీల్, యం.వి. రంగచార్యులు పాల్గొన్నారు.

**ఆయా రంగాల ప్రముఖుల ప్రశంసల వెల్లువ**

..యుద్ధకళలు నేర్చుకోవాలనే ఆశయంతో, 1973 సంవత్సరంలో కర్రసాము, కుస్తీ లను నేర్చుకొనుట ప్రారంభించి, 1977 సంవత్సరం లో కరాటే కళ అధ్యయనం మొదలుపెట్టి, హాన్షి కె.యల్.సురేంద్ర శిష్యరికంలో, కరాటే-డో, కొబుడో, అయికిడో, కిక్ బాక్సింగ్, బాక్సింగ్, ఇండియన్ అండ్ చైనీస్ వెపన్స్,యోగ వంటి కళలనే కాక కరాటే యందలి వివిధ రకములైన స్టైల్స్ షోటోకాన్, షిటోర్యు, గోజుర్యు, వాడోర్యు, షోరిన్ ర్యు, కోకెన్ షింకాయ్ విధానాలను నేర్చుకొన్నారు.అతని ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ యుద్ధకళల సంస్థలు "ఓపున్ జుట్స్ షిహన్ కాయ్ వరల్డ్ ఎలైట్ మాస్టర్స్ అసోసియేషన్- ఇటలీ ", "యు.యస్.ఏ.మార్షల్ ఆర్ట్స్ ఫెడరేషన్, టెక్సాస్, అమెరికా" లు తమ ఆర్గనైజేషన్ ల తరపున "భారత ఉపఖండ దేశాలకు ప్రెసిడెంట్, సెక్రటరీ అండ్ కన్వీనర్" గా నియమించి గౌరవించాయి. అలాగే " షోటో కాన్ కరాటే-డో బుడోర్యు ఫెడరేషన్ - స్కాట్ ల్యాండ్ ", "వరల్డ్ మార్షల్ ఆర్ట్స్ కౌన్సిల్ - ఫిలిప్పైన్స్", " ర్యూక్యూ కొబుడో షింబుకాన్- ఒకినవా, జపాన్ లు మెంబర్షిప్స్ ఇచ్చి గౌరవించాయి.

తను నేర్చుకున్న సంస్థ " ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్ షోటోకాన్ కరాటే-డో ఆర్గనైజేషన్ " నకు అధ్యక్షులుగా నియమించబడటం ఆయన ఏకాగ్రత, పట్టుదల, యుద్ధకళల అధ్యయనం, జాతీయ, అంతర్జాతీయ కోచ్, రిఫ్రీ, జడ్జిగా పనిచేయడం, వివిధ యుద్ధకళలు కరాటే, కొబుడో, అయికిడో, కిక్ బాక్సింగ్, బాక్సింగ్, ఇండియన్ వెపన్స్, చైనీస్ వెపన్స్, హెూచి మిన్ చాయ్ కుంగ్-ఫూ, యోగాలలో సీనియర్ మాస్టర్ స్థాయి ని సాధించారు." ఇండియన్ యమగుచి " బిరుదును పొందిన టి.వి.రమణ, తన విద్యార్థులకు, అంతర్జాతీయ సిలబస్ ను మాత్రమే నేర్పిస్తారు.

## చనిపోయిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి విజయవాడ నగరంలో పనిచేస్తున్న హెూంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హెూంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హెూంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా విజయవాడ నగర హెూంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ కంచర్ల రామకృష్ణ, (హెచ్.జి. నెం 731) న్యూమోనియా తో మరణించారు.. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా చేతులమీదుగా చనిపోయిన హెూంగార్డ్ కంచర్ల రామకృష్ణ భార్య కంచర్ల వీరలక్ష్మి కి అందచేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. మోకా సత్తిబాబు , హెూంగార్డు ఆర్.ఐ.కృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



చీరాల, మార్చి 13, ప్రజాపాలన : చీరాల దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్కు సమీపంలోని, తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ విగ్రహం వద్ద, మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీరాల నియోజకవర్గ శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వ ర్యంలో, సంఘం అధ్యక్ష కార్యదర్శులు యర్రవరపు వెంకట్రావు ప్రజాపతి, మందారపు వెంకయ్యల పర్యవేక్షణలో, మహిళా ఆణిముత్యం, తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మర మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధులుగా హాజరైన ప్రముఖ సీనియర్ న్యాయవాది సిహెచ్.మస్తాన్‌రావు, మాజీ కౌన్సిలర్ కళ్లగుంట అంజమ్మ, వి.ఆర్.ఎస్.అండ్ వై.ఆర్.ఎన్.డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మన్నే పల్లి బ్రహ్మయ్య, సంఘ అధ్యక్ష,కార్యదర్శులు యర్రవరపు వెంకట్రావు ప్రజాపతి, మందారపు వెంకయ్య, మోదుకూరి వెంకయ్య, ఇతర సంఘ ప్రముఖులు మాట్లాడుతూ, వాల్మీకి రచించిన రామాయణాన్ని, సంస్కృతం నుండి సరళంగా, అందరికి అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోకి, కేవలం 5 రోజుల్లోనే అనువదించిన, తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ, కుమ్మర్ల ముద్దుబిడ్డ కావటం గర్వంగా ఉంద న్నారు. తాను కుమ్మర కేశన్నకు జన్మించిన సంతానాన్ని అని గర్వంగా ప్రకటించుకొన్న మహనీయురాలు, తమ ఇంటి ఆడ పడుచు కుమ్మర మొల్లమాంబ అని సగర్వంగా స్పష్టం చేశారు. శాలివాహన(కుమ్మరి)మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన, తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జయంతోత్సవాన్ని, కుమ్మర్లందరూ కలిసి, ఘనంగా జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శాలివాహన శక సృష్టి కర్తల వారసులు గా, చెప్పుకునేందుకు గర్వంగా ఉందన్నారు. తొలుత దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్క్ సమీపంలోని, మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మొల్ల జయంతి వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, కేక్ తో పాటు అందరికీ స్వీట్లు పంచి పెట్టారు.మన హక్కుల కోసం మనమే పోరాడాలి.ఇది కులపోరాటం కాదు, సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతకటానికి చేస్తున్న పోరాటం అని పలువురు వక్తలు అన్నారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాలివాహన (కుమ్మర్ల) సంఘం అధ్యక్షులు యర్రవర్రపు వెంకట్రావు ప్రజాపతి, సెక్రటరీ మందారపు వెంకయ్య, సంఘ ప్రముఖులు వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్. డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య, ప్రముఖ న్యాయవాది చాదరాజుపల్లి మస్తాన్‌రావు, మాజీ కౌన్సిలర్ కళ్లగుంట.అంజమ్మ, మోదుకూరి వెంకయ్య, అదితి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, సంఘీయులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్ ను ఆ కిస్మిక తనిఖీ చేసిన ఆహార తనిఖీ అధికారి ప్రణీత్



బాపట్ల: ప్రజాపాలన మార్చి 10:బాపట్ల పట్టణం లో ఉన్నటువంటి విజయ్ కృష్ణ థియేటర్ ను ఆహార తనిఖీ అధికారి ప్రణీత్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సినిమా థియేటర్లో అధిక రేట్లకు విక్రయిస్తున్నారు అని వాటిని ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా అమ్మరాదు అని మంచి నాణ్యమైనటువంటి నూనెను మాత్రమే వాడాలి అని క్యాంటీన్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ గురుమూర్తి దంపతులు



ఏర్పేడుప్రజా పాలన ప్రతినిధి: తిరుపతి ఎంపీ గురుమూర్తి వారి సతీమణి ఎమ్మెల్సీ ఓటింగ్ ను తన సొంత మండలమైన ఏర్పేడు జడ్పీ హైస్కూల్ నందు గురుమూర్తి సతీమణి నవ్య కిరణ్ ఇద్దరు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మరియు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరు భారీ మెజార్టీతో ఎమ్మెల్సీ పదవిని దక్కించుకుంటారని ఆయన తెలిపారు.

## పేదలకు అందించే జగనన్న కాలనీ జిల్లా నిర్మాణ పనుల ను వేగవంతం చేయాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి.



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లాలో జగనన్న పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలకు సంబంధించి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణ శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీరాజ్, పట్టణ పేదల అభివృద్ధి శాఖ (మెప్మా), జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ (వెలుగు),మున్సిపల్ కమీషనర్ లు తదితర శాఖల అధికారులతో గృహ నిర్మాణాల పనులు, మౌలిక వసతులు కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీ లే అవుట్ లలో గృహ నిర్మాణాల ప్రగతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ లలో సొంతగా గృహాలను నిర్మించుకుంటున్న లబ్ధిదారుల పరిస్థితి పై ఆరా తీశారు. గృహ నిర్మాణాలలో ఆర్.ఎల్ లెవెల్ నుంచి ఆర్.సి లెవెల్ కు తీసుకురావాలన్నారు. ఆయా స్టేజీలలో ఉన్న ఇళ్ల నిర్మాణాలలో ప్రోగ్రెస్ ను తప్పకుండా తీసుకురావాలని ఆదేశించారు. కాలనీలలో బోర్ల నిర్మాణం, విద్యుత్ పనులు, పైప్ లైన్ ల నిర్మాణం పనులు పూర్తి చేయడంతో పాటు, సమస్యలు ఉన్నచోట వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి వీరేశలింగం హిందూ స్మశాన వాటిక మౌలిక సదుపాయాలు కల్పించాలి: బి. జె.పి నాయకులు



ప్రజాపాలన,విస్సన్న పేట ప్రతినిధి : వంద సంవత్సరాల క్రితం 4 ఎకరాల చెరువు పోరంబోకు స్థలాన్ని హిందూ స్మశాన వాటికకు అప్పటి ప్రజానీకం వాడుకలోకి తీసుకువచ్చారు. తరువాత ఆ స్థలం భూకబ్జాదారుల కంట్లో పడి చాలావరకు ఆక్రమణలకు బారిన పడింది. గతంలో ఇక్కడి మండలంలోని వివిధ హిందూ సంఘాలు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు స్మశాన స్థలాన్ని విడగొట్టి ఇవ్వలేదు. రాష్ట్రీయ గో సేవా సంఘ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ రామచంద్ర రావు సోమవారం ఈ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆక్రమణల విషయాన్ని స్పందన కార్యక్రమం ద్వారా ఆయన అధికారుల దృష్టి కి తీసుకువెళ్ళారు.. ఈ సందర్భంగా పెనుగొండ రామచంద్రరావు మాట్లాడుతూ స్మశానాలను కూడా ఆక్రమించుకునే కబ్జాసురులు విసన్నపేట మండలంలో ఉండటం సిగ్గుచేటని, విసన్నపేట పంచాయితీకి 75 సంవత్సరాల ఘనచరిత్ర ఉందని చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులకు గానీ అధికారులకు గాని హిందూ స్మశాన వాటిక ఆక్రమణలు కనిపించడం లేదా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మండలంలో హిందువుల కోసం ఒక్క స్మశాన వాటిక కూడా ప్రస్తుతం లేదని, ఉన్న ఒక కందుకూరి వీరేశలింగం హిందూ స్మశాన వాటిక కూడా చాలా వరకు ఆక్రమణకు గురి అయ్యిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని స్మశాన స్థలాన్ని విడగొట్టి అధికారికంగా హిందూ స్మశాన వాటిక స్థలాన్ని కేటాయిస్తే దాతలు మరియు హిందూ బంధువులందరి సహాయ సహకారాలతో అస్థికల బాక్సులు మరియు స్మశాన వాటిక కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇంత పెద్ద మండల కేంద్రంలో హిందూ స్మశాన వాటిక లేకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ గో సేవా సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ ప్రొఫెషనల్ అండ్ ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు, విసన్నపేట భారత్ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు తోకల సుమ శంకర్, ప్రధాన కార్యదర్శి కేతేపల్లి చంద్రప్రణీల్, గంగిశెట్టి మధు, ఎస్సీ మోర్చా ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పులపాక బాబు, కార్యదర్శి తోకలశంకర్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు లాం కొండలరావు, విసన్నపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు కేతేపల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఎన్నికలు



తిరుపతి జిల్లా, పాకాల ప్రజాపాలన ప్రతినిధి: తేది: 03-03-2023 సోమవారం జరిగిన ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు జిల్లాల పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలలో, సాయంత్రం నాలుగు గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలు. ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ.పట్టభద్రులవి నమోదైన ఓట్ల శాతం 73.45%.ఉపాధ్యాయుల నమోదైన ఓట్ల శాతం 87% చిన్న చిన్న చెదలు మొదురు ఘటనలు మినహా ఎన్నికలు చాలా సాఫీగా జరిగినది

## ఎడ్ల లంక గ్రామంలో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు



అవనిగడ్డ, ప్రజా పాలన, ప్రతినిధి : సి .ఆర్ .జెడ్ నిబంధనలకు విరుద్ధంగా అవనిగడ్డ మండలం ఎడ్ల లంక గ్రామంలో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.వరదల కారణంగా ప్రతి సంవత్సరం దివిసీమలో ముంపు బారిన పడుతున్న గ్రామాల్లో మొదటిది ఎడ్లంక గ్రామం అటువంటి గ్రామంలో హద్దు అదుపు లేకుండా మట్టి మాఫియా రెచ్చిపోతుంది. నిబంధనలు పక్కనపెట్టి పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్న అధికారులు ఎవరు అటువైపు వెళ్లకపోవడం గమనార్హం. లేఔట్ పేరు చెప్పి మట్టి, ఇసుక, బుసక అడ్డదారుల్లో తరలిపోతుంటే కనీసం పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు ఆవేదన చెంచుతున్నారు.


## వితంతు మహిళలకు ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక మరియు సరుకుల సహాయం...



మంగళగిరి,ప్రజా పాలన, ప్రతినిధి : జగనన్న కాలనీ లో నివాసముంటున్న పిల్లి విజయ్ కుమారి అనే మహిళ కు ఇటీవల కాలంలో భర్త చని పోవడంతో జీవనాధారం ఇబ్బందిగా ఉందని మరియు తనకి ఆరోగ్యం సరిగా లేదని నాకు ఏదైనా సహాయం చేయవలసిందిగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను సదరు మహిళ కోరింది.స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే సదరు మహిళలకు 5000 రూపాయల నిత్యవసర సరుకులను, వైద్య ఖర్చులకు 5000 రూపాయల ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి పట్టణ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు మరియు మంగళగిరి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సంకె సునీత మరియు స్థానిక వైసిపి నాయకుల చేత అందజేశారు.సదరు మహిళ తనకు అండగా నిలిచినందుకు ఎమ్మెల్యే ఆర్కే కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసింది..

## భారతీయులు గర్విస్తున్న క్షణాలివి

**ఆర్.ఆర్.ఆర్. చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు**



మైలవరం, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయులందరూ గర్వపడేలా ఆస్కార్ వేదికపై పురస్కారాన్ని స్వీకరించిన 'ఆర్.ఆర్.ఆర్.' చిత్ర సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణి కి, గీత రచయిత శ్రీ చంద్రబోస్ కి మైలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ వార్తను చూడగానే ఎంతో సంతోషించానన్నారు. ఆస్కార్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ గా నిలిచిన 'ఆర్.ఆర్.ఆర్.' చిత్రంలో 'నాటు నాటు...' గీతంలోని తెలుగు పదం నేల నలుచెరగులా ప్రతి ఒక్కరితో పదం కలిపేలా చేసి హుషారెత్తించింది. ఆ హుషారు ఈ రోజు ఆస్కార్ వేదిక మీద రెట్టించిన ఉత్సాహంతో కనిపించింది. ఈ వేదికపై ఈ గీతాన్ని ప్రదర్శించడంతోపాటు... అవార్డు పొందటం ద్వారా భారతీయ సినిమా స్థాయి మరో స్థాయికి చేరింది. ఇంతటి ఘనత పొందేలా 'ఆర్.ఆర్.ఆర్.' చిత్రాన్ని రూపొందించిన దర్శకులు ఎస్.ఎస్.రాజమౌళికి ప్రత్యేక అభినందనలు. ఆ చిత్రంలో కథానాయక పాత్రల్లో ఒదిగిపోయిన ఎన్.టి.ఆర్., రాంచరణ్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నృత్య దర్శకులు శ్రీ ప్రేమ్ రక్షిత్, చిత్ర నిర్మాత డి.వి.వి.దానయ్యలకు అభినందనలు. 'ఆర్.ఆర్.ఆర్.' చిత్రానికి దక్కిన ప్రఖ్యాత ఆస్కార్ అవార్డుతోపాటు పలు అంతర్జాతీయ పురస్కారాలు భారతీయ దర్శకులు, నటులు, రచయితలకు స్ఫూర్తినిస్తుంది అని జ్యేష్ఠ అన్నారు.

## రెండు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 13 (ప్రజా పాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం కొనకంచివారి పాలెం గ్రామానికి చెందిన పొనుగోటి పద్మావతి కి సీఎం సహాయ నిధి నుండి రెండు లక్షల చెక్కును ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా గుంటూరు రోడ్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందించడం జరిగింది.

## పదవ తరగతి విద్యార్థులకు స్కూలు యాజమాన్యం హాల్ టికెట్లు ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి ): పల్నాడు జిల్లా లో 10 వ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్న తరుణంలో ప్రైవేటు విద్యాసంస్థలు కొన్నిస్కూల్ ఫీజులు పూర్తిగా కట్టలేదన్న కారణం చూపుతూ వారికి 10 వ తరగతి హాల్ టికెట్ లు ఇవ్వడం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. పల్నాడు జిల్లాలో ఎవరైనా 10 వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వడానికి నిరాకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే విద్యార్థుల తల్లి, దండ్రులు, విద్యార్థుల సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థలతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు తగిన స్థాయిలో పదవతరగతి పరీక్షలపై పూర్తి స్థాయిలో పట్టు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా హాల్ టికెట్లు జారీ చేయ్యాలని సూచించారు. పదవ తరగతి పరిక్షలు సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు.ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

## అమలాపురం విద్యార్థులను పరామర్శించిన మానేపల్లి



అమలాపురం మార్చి 13 ప్రజాపాలన ప్రతినిధి. :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బండారులంక గ్రామంలో విస్డమ్ స్కూల్ పక్కన ఉన్న ప్లాస్టిక్ కవర్లను సోమవారం ఉదయం తగులు పెట్టడంతో ఆ పొగను పీల్చిన విద్యార్థులు అస్వస్థకు గురి కావడంతో విద్యార్థులను తక్షణం అమలాపురం ఏరియా గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తక్షణం స్పందించి హాస్పటల్ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై విద్యార్థులతోనూ డాక్టర్లతో ను మాట్లాడి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నందుకు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు అయ్యాజీ వేమ మానేపల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు , ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూరి రాజేష్ , యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసిన ఫణీంద్ర, యువమోర్చా టౌన్ అధ్యక్షుడు నందూరి శ్రీరామ్, టౌన్ ప్రధాన కార్యదర్శి అరిగేల తేజ వెంకటేష్ జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ను పరామర్శించిన అయ్యాజీ వేమ మానేపల్లి విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు, అలాగే హాస్పిటల్ కి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పరిస్థితి పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అయ్యాజీ వేమ మాట్లాడుతూ సంఘటన జరిగి ఇప్పటికి ఐదు గంటలు కావస్తున్నా జిల్లా మంత్రి పినిపే విశ్వరూప్ , చెల్లుబోయిన వేణుగోపాల్, ఎంపీ అనురాధ గాని అలాగే ఎమ్మెల్సీలు గాని ఏ ఒక్కరు హాస్పటల్ సందర్శించి విద్యార్థుల ను పరామర్శించకపోవడంపై మోకా ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన జరిగిన విస్డమ్ స్కూల్ పక్కనే ఉన్న పాన్ షాప్ ముసుగులో బెల్ షాప్ నిర్వహిస్తూ అక్కడే కుప్పలు తేప్పలుగా వాటర్ ప్యాకెట్లను ప్లాస్టిక్ గ్లాసులను, మద్యం సీసాలను పార వేసి వాటిని తగలబెట్టడం ద్వారా వచ్చిన పొగను పీల్చి విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్కూల్ పక్కనే నడుపుతున్న పాన్ షాప్ ముసుగులో ఉన్న బెల్ట్ షాప్ ను తక్షణమే అక్కడి నుంచి తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యార్థులు కోలుకొని క్షేమంగా ప్రమాదం నుండి బయటపడ్డారని మోకా వెంకట సుబ్బారావు తెలిపారు.

# వేలాదిగా జనసైనికులు తరలి రండి...!



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: కృష్ణాజిల్లాలోని మచిలీపట్నంలో ఈనెల 14న జరిగే జనసేన పార్టీ పదవ ఆవిర్భావ దినోత్సవ సభకు జన సైనికులు వేలాదిగా తరలి రావాలని జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గ నాయకుడు బర్మా ఫణి బాబు పిలుపునిచ్చారు. నూజివీడులో ఆయన సోమవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం చేయలేని పనులను సైతం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో చేసి అన్ని వర్గాల ప్రజల మన్ననల్ని పొందుతున్నట్లు ఫణి బాబు తెలిపారు. రాష్ట్రంలో కౌలు రైతులు మరణిస్తే ఆ కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోకపోతే జనసేన తరపున చనిపోయిన ప్రతి కౌలు రైతు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున అందించిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు. గత ఏడాది జరిగిన జనసేన సభకు గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామస్తులు సభ నిర్వహణకు తమ పొలాలను ఇచ్చారని, ఇప్పటం గ్రామ ప్రజలందరిపై వైసిపి ప్రభుత్వం పగ పెంచుకొని బస్సులు కూడా నడవని రోడ్లను విస్తరణ పేరిట పక్కా కట్టడాలను సైతం దౌర్జన్యంగా, దుర్మార్గంగా కూలదొస్తుందన్నదని వాపోయారు. ఇప్పటం రోడ్డు విస్తరణ బాధితులను జనసేన అధినేత స్వయంగా పరామర్శించి వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారని వివరించారు. ప్రజారాజ్యంతో ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం, అనంతర రాజకీయ పరిణామాలతో సుమారు 14 ఏళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్నానని అన్నారు. జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఆయన విధానాలు నచ్చి ఈనెల 8వ తేదీన హీరో పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. మచిలీపట్నంలో ఈనెల 14వ తేదీన జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవంని జన సైనికులు అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అడవినెక్కలం నుండి నూజివీడు రాజీవ్ సర్కిల్ మీదుగా కార్లు మోటార్ సైకిళ్ల తో భారీ ర్యాలీతో మచిలీపట్నం చేరుకోవడం జరుగుతుందని, సమీప ప్రాంతాలలోని జనసేన సైనికులను కలుపుకుంటూ భారీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు బర్మా పణిబాబు వివరించారు.

## వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా నీలం ప్రవీణ్ కుమార్

గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి : గన్నవరం మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా నీలం ప్రవీణ్ కుమార్ (బాలు) ను నియమిస్తూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం మండలంలో పార్టీని మరింత పటిష్ఠపరచు నిమిత్తం సామాజిక న్యాయాన్ని పాటిస్తూ శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ ఆయన పేరును సూచించగా పార్టీ అధిష్టానం అందుకు ఆమోద ముద్ర వేయడం జరిగినది. గన్నవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ పార్టీ స్థాపించిన నాటినుండి అధిష్టాన ఆదేశాల ప్రకారం పార్టీ పటిష్ఠత కొరకు పనిచేయుచున్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేయుచున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళడానికి కృషి చేయాలని ఆయనకు ఎమ్మెల్యే వంశీ సూచించారు. మండల కన్వీనర్ గా నీలం ప్రవీణ్ కుమార్ (బాలు) ను నియమించిన సందర్భంగా శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీకి గన్నవరం ఎం.పీ.పీ అనగాని రవి, జెడ్.పి.టి.సి అన్నవరపు ఎలిజిబెత్ రాణి, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌసాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కసర్నేని గోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు పడమట సురేష్, నియోజకవర్గ పార్టీ కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేచినేని వెంకట సత్యనారాయణ, ఇతర ముఖ్య నాయకులు అబ్దుల్ కలాం, చిమట శ్రీనివాసరావు, షేక్ కరిముల్లా తదితరులు ధన్యవాదాలు తెలిపారు.....

## నాటు నాటు పాటకి ఆస్కార్ రావటం హర్షణీయం



గుంటూరు (ప్రజాపాలన ప్రతినిధి ):నాటు నాటు పాట ద్వారా ఆస్కార్ అవార్డును పొంది ప్రపంచానికి తెలుగు సాహిత్యాన్ని, తెలుగు వారికి గుర్తింపును అందించడం హర్షణీయం.గతంలో ఎ.ఆర్ రెహమాన్,సత్యజిత్ రాయ్ లాంటివారు ఆస్కార్ అవార్డును పొందినారు.ఆర్ఆర్ఆర్ సినిమా దర్శకులు ఎస్ఎస్ రాజమౌళి, సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి, ప్రముఖ రచయిత చంద్రబోస్, గాయకులు కాలభైరవ,రాహుల్ తో పాటు ప్రముఖ సినీ హీరోలు రామ్ చరణ్,జూనియర్ ఎన్టీఆర్ లకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అభినందనలు తెలిపారుఆర్ఆర్ఆర్ సినిమా నాటు నాటు తో పాటు డాక్యుమెంటరీ విభాగం లో The Elephant whisperers అనే చిత్రానికి ఆస్కార్ లభించింది. అడవులలో నివసించే మనుషులు, జంతువులు ముఖ్యంగా ఏనుగులు వారి మధ్య ఉండే అనుబంధం మొదలైన విషయాలు ఈ చిత్రంలో ఉద్వేగంగా చూపించారు.ఆస్కార్ అవార్డుగా ప్రసిద్ధి చెందిన అకాడమీ అవార్డులు ప్రతి ఏటా చలనచిత్ర రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దర్శకులకు, నటీనటులకు,రచయితలకు ఇతర సాంకేతిక నిపుణలకు ఇచ్చే ప్రతిష్టాత్మక బహుమతులు మొదటి అవార్డ్ ఫంక్షన్ 1929 మే 16న 94 సంవత్సరాల క్రితం జరిగింది.

# పోలీసుల అణిచివేత ధోరణిని ఖండిస్తున్నాము

**అట్లూరి విజయ్ కుమార్ ఇన్చార్జ్ వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ**



పల్నాడు జిల్లా .నరసరావుపేట .మార్చి 13 (ప్రజా పాలన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను బడా వ్యాపారులైన ఆదాని అంబానీల లాంటి వ్యక్తుల చేతుల్లో పెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒంటెద్దు పోకడలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్ణయం మేరకు పార్టీ అధ్యక్షులు ఈ రాష్ట్ర రథసారథులు శ్రీ గిడుగు రుద్ర రాజు గారి నాయకత్వంలో చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అట్లూరి విజయ్ కుమార్ ఇంచార్జ్ వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయాలని దురుద్దేశంతో బడ వ్యాపారస్తులకు మరియు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వము చలో రాజ్ భవన్ ముట్టడికి వెళితే అరెస్టు చేస్తామని బెదిరింపు ధోరణి లో నోటీసులు మంజూరు చేయటం జరిగింది, ఇలాంటి అరెస్టులకు, కేసులకు భయపడేది లేదు అలాగనే ఎన్ని బెదిరింపులు వచ్చిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ వెనకంగు వేసేది లేదు అని ఇలాంటి బెదిరింపులు చేస్తే భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, బిజెపి ప్రభుత్వాలు పై సామాన్య ప్రజలు తిరగబడి ఓటు ద్వారా గద్దె దింపే రోజులు అతి దగ్గరలోనే వస్తాయని హెచ్చరిస్తున్నాము. ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వము బిజెపి ప్రభుత్వంతో చీకటి ఒప్పందం తో ఉన్న మీరు ఇకనైనా మీ చీకటి ముసుకు తీసి ప్రజల కోసం అహరనిశలు పోరాడుతున్న కేంద్ర ప్రధాన ప్రతిపక్షమైన నేషనల్ కాంగ్రెస్ పార్టీతో కలిసి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలుకుతున్నాము.

## రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమమే ఏపీఎమ్ పీఏ ధ్యేయం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొపెషనల్స్ అసోసియేషన్ పనిచేస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు.ఏపీఎంపీఏ నగర కార్యవర్గ ప్రమాణం స్వీకారోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్,రాష్ట్ర నాయకుల సమక్షంలో ఆదివారం జరిగింది.ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏపీ ఎంపీఏ) ఆధ్వర్యంలో విజయవాడ వన్ టౌన్ లోని శ్రీ గౌతమ్ స్కూల్లో నగర కమిటీ నియామకం మరియు ప్రమాణ స్వీకారం స్వీకారం సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో పలు రాష్ట్రాల్లో 20 సంవత్సరాలు అనుభవం ఉన్న ప్రతి జర్నలిస్టులకు నెలకు రూ 10 వేలు పింఛను ఇస్తున్నారని. రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పింఛన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమ నిధికి రూ 50 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు కూడా ప్రతి ఏడాది మార్చి నెల నుండి మార్చి నెల వరకూ అమల్లోకి వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీ ఓ జారీ చేయాలని శ్రీరామ్ యాదవ్ కోరారు. ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షుడిగా తాళ్లూరు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా వేల్పుల ప్రశాంత్, సురేష్ కుమార్ కోశాధికారిగా జీర్రా కోటేశ్వరరావు నియమితులయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా బెవర ఉమామహేశ్వరరావు, టి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎర్రం నాగ కిషోర్ బాబు, ఎర్రజర్ల మురళి శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రావులపాటి అయ్యప్ప శర్మ, పిల్ల ఆనందబాబు, పొట్లూరి నాగేశ్వరరావు, ఒగ్గు కళ్యాణ్ నియమితులయ్యారు కాగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యేమి నేని వెంకట రమణ నగర నూతన కమిటీ కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు సోమేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి యేమినేమి వెంకట రమణ నాగోతి శ్రీనివాసరావు, (ఎన్ ఎస్ ఆర్) పాల్గొన్నారు.

## రెవిన్యూ ఉద్యోగులతో కలసి నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు: కే.వేదాంతరావు



రాజుపాలెం ప్రజాపాలన :ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొబ్బ రాజు పిలుపువేరకు పల్నాడు జిల్లాలో ఉన్నటువంటి రాజుపాలెం ,బెల్లంకొండ, ముప్పాళ్ళ, సత్తెనపల్లి నకరికల్లు, ఇతర మండలల వీఆర్వోలు రెవిన్యూఉద్యోగులతో కలసి నిరసన కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు , ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పల్నాడు జిల్లా ఏపీ, విఆర్ఓ ,అసోసియేషన్ క్టె వెదాంతరావు, గ్రామ రెవెన్యూ అధికారుల తదితరులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 14, మార్చి 2023

## తెలుగు సమాజమా, సహనాన్ని కోల్పోకు!

జనవరిలో, నిజామాబాద్ జిల్లా కోటపల్లి మండలంలో మల్లికార్జున్ అనే తెలుగు ఉపాధ్యాయుడు దేవుడి హేతుబద్ధతను తరగతిగదిలో ప్రశ్నించాడంటూ ఆస్తికులుగా చలామణీ అవుతున్న కొందరు ఆయనపై దాడి చేసి, కులం పేరుతో దూషించారు. తమ అహాన్ని సంతృప్తిపర్చుకోవడానికి అతడిని దేవుడి గుడిలోకి తీసుకెళ్లి క్షమాపణ చెప్పించి, మొక్కించారు. ఈ ఘటనకు ముందు, డిసెంబరు నెలలో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో అయ్యప్పమీద వ్యంగ్యవ్యాఖ్యలు చేసాడని బైరి నరేశ్‌మీద కేసులు నమోదుచేసి జైలుకు పంపించారు. ఈ సందర్భంలో నరేశ్‌కు అనుకూలంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారిమీద కూడా భౌతిక దాడులు చేసారు. బైరి నరేశ్ జైలునుంచి విడుదలై వచ్చాక కూడా వరంగల్‌లో పోలీసుల సమక్షంలోనే అతనిమీద దాడిచేసారు. మేధోస్థాయిలో తలపడవలసిన విషయాలలోకి భౌతికదాడులు ప్రవేశించడం మన సమాజపు క్షీణవిలువకు అద్దం పడుతుంది. కనుక, చైతన్యవంతమైన తెలుగునేల తన సహనానికి పరిమితులు విధించుకోకుండా చూడవలసిన బాధ్యత ఆలోచనాపరులందరిమీద ఉంది. భారత రాజ్యాంగం పౌరులందరికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హామీపడింది. శాంతియుతంగా పౌరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చు. ప్రభుత్వ విధానాల మీద, పథకాల మీద, విమర్శనాత్మక చర్చ చేసి, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వవచ్చు. మూఢ నమ్మకాలను వ్యతిరేకిస్తూ ప్రచారం చేయాలని, వాటి నిర్మూలనకు బుద్ధిజీవులందరూ కృషిచేయాలని ప్రత్యేక చట్టాలు చెబుతున్నాయి. మన విద్యలో, పరిశోధనలో, సామాజిక జీవితంలో 'సైంటిఫిక్ టెంపర్'ను పెంపొందించాలని, మన సంవిధానంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు సూచిస్తున్నాయి. హేతుబద్ధ జ్ఞానాన్ని సమాజం ఎల్లెడలా వ్యాపింప చేసినప్పుడే మన సంస్కారం, వ్యక్తీకరణ, ఇతర సమాజాల చేత హర్షించబడుతుందని ఆలోచనాపరులందరికీ తెలిసిందే. 'తరగతి గది నాలుగు గోడల మధ్య దేశభవిష్యత్ నిర్మాణమవుతుందని' కొఠారీ చెప్పిన మాట కవితావాక్యంగా కాకుండా దేశం ఆచరించవలసిన సూత్రంగా ఉండాలని కొత్తగా చెప్పవలసి వస్తున్నదంటే అది మన సమాజపు అవిటితనాన్ని వ్యక్తం చేస్తుంది. విద్యార్థికి అనేక సందేహాలు మెదడును తొలుస్తుంటాయి. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పే స్థాయి కానీ, ఓపిక గానీ విద్యార్థుల కుటుంబాలకు ఉండవచ్చును లేకపోవచ్చును. కనుక తప్పనిసరి బాధ్యతగా ఉపాధ్యాయులు ఆ సందేహాలను నివృత్తి చేయవలసిందే. చెప్పే సమాధానం తార్కికంగా, హేతుబద్ధంగా, శాస్త్రీయంగా ఉంటేనే ఆ విద్యార్థి మనోవికాసం పరిపక్వమవుతుంది. ఫలితంగా మన భావి సమాజం నాణ్యంగా రూపొందుతుంది. అలాంటి వాతావరణం మన తరగతి గదిలో లేదని అనేక సర్వేలు చెబుతున్నాయి. తరగతి గదికి ఏర్పడిన అనేక పరిమితులకు మన సమాజమే కారణమని వేరే చెప్పనక్కర్లేదు. సమాజంలోని పునాది నిర్మాణమే ఉపరితలాంశమైన తరగతి గదిని నిర్ణయిస్తుందని బుద్ధిజీవులందరికీ తెలిసినదే.తెలుగు సమాజం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న చరిత్రను తన గర్భంలో దాచుకున్నది. పంతొమ్మిదవ శతాబ్దంలోనే కులం, మతం పేరు మీద జరుగుతున్న అహేతుక చర్యలపై మన సమాజం తీవ్రంగా స్పందించింది. కందుకూరి, గురజాడ, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, జాషువా, పానుగంటి, త్రిపురనేని రామస్వామిచౌదరి, నార్ల, తాపీ ధర్మారావు మొదలైనవాళ్లు హేతుబద్ధ సాహిత్యాన్ని సృష్టించారు. సమాజాన్ని చైతన్యవంతం చేసి ప్రగతిదాయకంగా చలనంలో ఉండడానికి కృషిచేసారు. 'మనుజులందు ఎంచి చూడగ మంచి చెడ్డలు రెండే కులములు' అని ప్రకటించి మహోదయాన్ని కలగన్న వ్యక్తులు ఈ నేల మీదే నడయాడారు. దేవుని అస్తిత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించిన పరంపర కూడా తెలుగు నేల మీదే ఉంది. తెలుగు నేలంటే సమానత్వ భావనకు, ప్రజాస్వామిక విలువలకు, విభిన్న భావాలకు వేదిక లాంటిది. అలాంటి మన ఉజ్వల గతాన్ని మనమే చెరిపివేసుకునే అవిటితనంలోకి వెళ్లవలసిన దుస్థితి దాపురించకుండా ఎరుకతో ఉండవలసిన బాధ్యత ఈ తరానికి ఉంది. దైవ భావన వైయక్తిక విశ్వాసం. ఒకరి విశ్వాసాలలోకి, నమ్మకాలలోకి మరొకరు అమాంతంగా ప్రవేశించవలసిన అవసరం రాకూడదు. వచ్చిందంటే సాంత్వన కూడిన చర్చ ఉండాలే కానీ సమూహాలను సంక్షోభంలోకి, ఘర్షణలోకి నెట్టకూడదు. ఆదిమ సమాజం విచ్ఛిన్నమై, బానిస వ్యవస్థలోకి సమాజం అడుగిడుతున్న సమయంలో వైయక్తిక ప్రయోజనాల కోసం పురోహితవర్గం ఉనికిలోకి వచ్చింది. ఆనాడు ప్రకృతిలో జరిగే ప్రతీ మార్పుకు ఉలిక్కిపడి, బెదిరిపోయిన మనిషికి అన్నీ అద్భుతాలే. మనిషిలో నిబిడీకృతమైన అమాయకత్వాన్ని తమకు అనువుగా మార్చుకున్న పురోహితవర్గం రాను రాను సమాజం మీద తన పట్టును బిగించింది. ఈ క్రమంలోనే మనుషుల బలహీనతకు అనువైన తాంత్రిక విద్యలు కూడా పుట్టుకొచ్చాయి. ఆధునిక సమాజాలలో కూడా పూజారివర్గం ఎంతటి పట్టును కలిగి ఉందో జరుగుతున్న పరిణామాలే సజీవసాక్ష్యం.భారతదేశంలో పురోహితవర్గం దోపిడికి గురవుతున్నది బహుజన కులాలే. పుట్టుక నుంచి చావు వరకు మనిషి జీవితంతో ఈ పురోహితవర్గం పెనవేసుకుపోయింది. పండుగలు, పెళ్లిలు, నోములు, వ్రతాలు, గృహనిర్మాణాలు, శుభకార్యాలు, బొడ్రాయి పండుగ, ధ్వజస్తంభాల స్థాపన.... ఇలా సమస్తంలో దైవప్రతినిధినని చెప్పుకునే మధ్యవర్తి ఉంటున్నాడు. అయితే, గుర్తించవలసినదేమిటంటే ఈ మొత్తం సాంస్కృతిక వ్యక్తీకరణలో భాగస్వాములు బహుజనులే. వినాయక చవితి, స్వాముల అర్చన లాంటి మాస్ గ్యాదరింగ్‌లలో బహుజన కులాల యువజనులే ఉంటున్నారు. పేదరికం, అవిద్య, అనారోగ్యం, ధరల పెరుగుదల, రాజకీయ నాయకుల దోపిడీ పాలన లాంటి అభివృద్ధి నిరోధక చర్యల పట్ల ఉదాసీనతను పెంచే రూపాలను దేవుని పేరు మీద చలామణి చేస్తున్నారు. పూజగదిలో ఏకాంతంలో స్మరించుకునే దైవ కార్యాన్ని రోడ్లమీదికి తీసుకొచ్చి మనుషుల మధ్య వైషమ్యాలను సృష్టించే రాజకీయాలు అర్థం కాకపోతే వేల సంవత్సరాలుగా విద్యకు, సంపదకు, రాజ్యాధికారానికి దూరమైన బహుజన సమూహాలు శాశ్వతంగా ప్రధాన స్రవంతికి వెలుపలే ఉండవలసివస్తుంది. భావోద్వేగాల వెంట ప్రయాణించటం తక్షణ ఉద్వేగాన్ని ఇస్తుంది సరే, కానీ అంతిమ సారాంశంలో మిగిలేది ఏమిటని ఆలోచించాలి. విచక్షణను కోల్పోతే మనది కాని యుద్ధంలో అప్రయోజనంగా ఒరిగిపోతామనే సోయిని తెచ్చుకోవాలి. 'ఏరుల జన్మంబు, శూరుల జన్మంబు, సురల జన్మంబు ఎరుగగానగునే' అన్నారు పెద్దలు. జన్మ రహస్యాలను తెలుసుకునే ప్రయోగశాలగా సమాజం ఉన్నప్పుడే మన సంస్కారం రెట్టింపు అవుతుందని గుర్తెరుగుదాం.

# మోడీని కాదంటే ఇ.డి : కేంద్ర ద్వంద్వ నీతి










అదేపనిగా ప్రత్యర్థులపై దాడులు, దుష్ప్రచారాలతో లొంగదీసుకునే మోడీ ప్రభుత్వ పోకడలకు తోడు మీడియాలో పక్షపాత ధోరణుల వల్ల ఇడి, ఐటి, సిబిఐలను దుర్వినియోగ పరిచే త్రిశూల వ్యూహం తగినంతగా ప్రజల దృష్టికి రావడం లేదు. ప్రజాస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పార్టీలకూ సమానమైన హక్కులు వుంటాయనే సత్యం విస్మరించబడుతున్నది. కేంద్ర దర్యాప్తు సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేయాలి. గతంలోనూ వీటిపై ఆరోపణలు వున్న మాట నిజమే గాని మోడీ హయాంలో వాటిని పూర్తి కీలుబొమ్మలుగా మార్చివేయడం సత్యం.చాలామంది తప్పుగా భావిస్తున్నట్టు లేదా కొందరు వ్యాఖ్యాతలు చిత్రిస్తున్నట్టు ఇది అవినీతి నిరోధానికి సంబంధించిన అంశం కాదు. అవినీతి వ్యవహారాలకు ఆధారాలుంటే పార్టీల ప్రమేయం లేకుండా ఎవరిపైనైనా చర్య తీసుకోవాల్సిందే. శిక్షలు పడాల్సిందే. కాని ఒకవైపే చూడు అన్నట్టు తస్మదీయులను ఏరికోరి ఇబ్బంది పెట్టడం, వెంటబడి వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధం. మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేసే అధికారం గతంలో వలెగాక మామూలు అధికారులకు కూడా కట్టబెడుతూ చట్టాన్ని సవరించారు. ఇప్పుడు ఏ చిన్న అధికారి అయినా ఆరోపణ చేస్తే నిర్దోషిత్వం నిరూపించుకోవలసిన భారం నిందితులదే, ఇంతకన్నా తలకిందులు తర్కం మరొకటి వుండదు.గత నెల ప్రారంభంలో హిండెన్ బర్గ్ నివేదిక విడుదలైన తర్వాత ఒక్కసారిగా అదానీ సామ్రాజ్యం కుప్పకూలినంత పనైంది. దేశంలోనే గాక ప్రపంచ వ్యాపితంగా ఆ గ్రూపు ప్రభలు కొడిగట్టాయి. రాజకీయ పార్టీల నుంచి సుప్రీం కోర్టు వరకూ ఆందోళనతో ఆగ్రహంతో స్పందించాయి. దేశదేశాల మీడియా సంస్థలు కథనాలు ప్రకటించాయి. గౌతమ్ అదానీ ఇంతగా దేశాన్ని దగా చేయగలిగాడంటే ప్రధాని మోడీ, ఆయన ప్రభుత్వ అండదండలే కారణమని ప్రతివారూ విమర్శించారు. అదే విధంగా పార్లమెంటులోనూ ప్రతిపక్షాలు నిలదీశాయి. ఈ వ్యవహారం మొత్తం కూలంకషంగా దర్యాప్తు చేయడానికి సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి) వేయాలని గట్టిగా పట్టుపట్టాయి. వారి కంఠశోష, పార్లమెంటు సమయం హరించుకుపోవడం తప్ప దమ్మిడీ ప్రయోజనం కలగలేదు. చివరలో చర్చకు సమాధానమిచ్చిన మోడీ వాటిపై సమాధానం ఇవ్వడం కాదు కదా కనీసం ఖండించడం కూడా జరగలేదు! ఎల్ఐసి, ఎస్‌బిఐల నుంచి లక్ష కోట్ల వరకూ అప్పులు ఇప్పించి అదానీని అందలమెక్కించిన కేంద్రం నిర్వాకం కనీసంగా విచారణకు నోచలేదు! దీనిపై పరిశీలనకు ఒక విచారణ కమిటిని నియమించాలని భావించిన సుప్రీం కోర్టుకు కూడా కేంద్రం సహకరించలేదు. తనుగానే అత్యున్నత న్యాయస్థానం ఒక కమిటీని వేసింది. ఈ దర్యాప్తునకు సహకరించకపోగా కేంద్రం సంస్థలు, బిజెపికి దగ్గరగా వుండే మహా కుబేరులు అదానీని కాపాడేందుకు రంగంలోకి దిగారు. అంతిమంగా అమెరికాకు చెందిన రాజీవ్ దేశారు భారీ రుణమిచ్చి ఆదుకున్నారు. ఇప్పుడు ఆ గ్రూపు గట్టెక్కిందని కథనాలు వదులుతున్నారు. అదానీ చిక్కులెదుర్కొంటున్న మరో దేశం ఆస్ట్రేలియా ప్రధానిని పిలిపించి మరీ క్రికెట్ ఆట ముసుగులో మంతనాలాడి దారికి తెచ్చుకున్నారు. ఇది అస్మదీయుల సంగతి.

### తస్మదీయులే లక్ష్యం

మరి తస్మదీయులైతేనో? ఢిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందంటూ వార్తలు, లీక్‌లు వచ్చాయి. కిందటి ఏడాది నుంచి బిజెపి నేతలు దీని గురించి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కెసిఆర్ కుటుంబ సభ్యులు అరెస్టు కాక తప్పదని చెబుతూ వచ్చారు. ఇంతలో ఈ కుంభకోణం విచారించాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విజరు సక్సేనా సిబిఐని కోరారు. వారు రంగంలోకి దిగాక బిజెపి నేతల దాడి, దూకుడు మరింత పెరిగాయి. తెలంగాణలో ఆపరేషన్ ఫాం హౌస్ ప్రహసనం తర్వాత బిజెపి నేతల దాడి మరింత పెరిగింది. ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా అరెస్టు కావలసిందేనని బిజెపి అధ్యక్షుడు బండి సంజరు పలుసార్లు బెదిరించారు. తర్వాత ఈ దాడి ఎంఎల్‌సి కవితపైకి మరలింది. సౌత్ గ్రూపుగా ఏర్పడిన కొందరు వైసిపి, టిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ మద్యపాన విధానాన్ని మార్పు చేసి తమకు లాభం వచ్చేలా చేసుకున్నారని ఈ క్రమంలో వంద కోట్లు ముడుపులు ముట్టాయని తెలంగాణ బిజెపి మోతమోగించింది. ఢిల్లీ లోనూ ఆప్‌ను దెబ్బ తీయడానికి ఇదే ప్రచారం మరింత తీవ్రంగా నడిచింది. కేవలం సందేహాల ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) రంగంలోకి దిగింది. తమ ఇల్లు మొత్తం సోదా చేసిన ఇడి ఏ ఆధారాలు దొరకలేదని ప్రకటించిందని ఇప్పుడు అరెస్టులో వున్న మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ప్రకటించారు. అయితే అది వేగంగా మారిపోయింది. ఏవో ఆధారాలు దొరికాయంటూ హైదరాబాదులో కొన్ని అరెస్టులు చేశారు. ఆ తర్వాత దీనంతటికీ సంధానకర్త కవిత అంటూ ఆమెపై దాడి మొదలెట్టారు. కవిత ఇందుకు సంబంధించిన ఫోన్లు ధ్వంసం చేశారనేది మాత్రమే వారు చెబుతున్న ఆధారం. అంటే చచ్చిపోయిన గేదె పగిలిపోయిన కుండడు పాలు ఇచ్చేదన్న చందంగానే ఈ వాదన వుంది. తమాషా ఏమంటే ఇదంతా కూడా మొదట మీడియాలో రావడం తర్వాత ఇడి, సిబిఐ రంగంలోకి దిగడం. ఆ విధంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో లిక్కర్ కంపెనీలకు మీడియా సంస్థలు లాబీయింగ్ వ్యవస్థకు సంబంధించిన పలువురిని అదుపులోకి తీసుకున్నారు. కవిత నిర్దేశకత్వంలో అరుణ్ రామచంద్ర పిళ్లై అనే ఆసామి వీరందరినీ సమన్వయం చేశారనేది సిబిఐ, ఇడి ఆరోపణ. వారిని, వారి తర్వాత సిసోడియాను అదుపులోకి తీసుకున్నారు. ఆయన తర్వాత రాజకీయ ప్రచారం ఎక్కువ చేసింది కవిత గురించే. ఆమెను రెండు మూడు సార్లు విచారించారు. ఆ సమయంలో ఉద్రిక్తత కూడా తారాస్థాయికి చేరింది. ఈ వారంలో మరోసారి విచారణకు పిలిస్తే ఆమె ఢిల్లీలో మహిళా రిజర్వేషన్ల బిల్లు గురించిన దీక్ష కారణంగా వాయిదా కోరి ఈరోజు హాజరైనారు. ఆ క్రమంలో ఆమె ఫోటోలు ప్రచురించి ఆమె చాలా భయపడుతున్నట్టు వ్యాఖ్యలు రాశారు. అనేక ఇంటర్వ్యూలు ఇచ్చిన కవిత తనకు ఈ వ్యవహారంతో ఏం సంబంధం లేదని, భయం కూడా లేదని చెబుతూ వచ్చారు. ఈ మధ్యలో ఆమె ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడటం, వ్యూహం నిర్ణయించుకోవడం ప్రతిదీ అపహాస్యం చేశారు. స్కాం ఇప్పటికే రుజువైనట్టు, ఆమె కుటుంబం పార్టీ కూడా పద్మవ్యూహంలో చిక్కినట్టు ప్రచారం సాగింది.

### పది పార్టీల అభ్యంతరం

ఈ సమయంలో ఎనిమిది పార్టీలకు చెందిన తొమ్మిది మంది నాయకులు వారిలో నలుగురు ముఖ్యమంత్రులు, అయిదుగురు మాజీలు ప్రధాని మోడీకి లేఖ రాస్తూ దర్యాప్తు సంస్థలను ప్రత్యర్థులపై నిర్బంధానికి దుర్వినియోగపర్చడం అప్రజాస్వామికమని విమర్శించారు. అదానీ ఉదంతంలో వలె బిజెపికి అనుకూలమైతే రక్షించడం, తమ పార్టీలో చేరితే వదలివేయడం ద్వంద్వనీతి అని తేల్చిచెప్పారు. లేఖపై సంతకం చేసిన బిఆర్ఎస్, ఆప్, టిఎంసి, నేషనల్ కాన్ఫరెన్స్, శివసేన, సమాజ్‌వాది, ఆర్‌జెడి, నాయకులందరూ ఈ విధమైన వేటకు గురైనవారే, గవర్నర్లను అడ్డం పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వాలతో చెలగాటమాడటం తప్పని కూడా హెచ్చరించారు (ఢిల్లీ లిక్కర్ వ్యవహారం లెఫ్టినెంట్ గవర్నర్ దగ్గరే మొదలైందని గుర్తుంచుకోవాలి. ఆ లేఖ రాసిన రోజునే తెలంగాణ గవర్నర్ తమిళిసై వివాదం రాజేయడం యాదృచ్ఛికం కాదు). ఈ లేఖలో సంతకాలు చేసిన వారంతా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారేనని ఆరోపిస్తూ దీనిపై కాంగ్రెస్, వామపక్షాల నేతల సంతకాలు లేకపోవడం గురించి ఎక్కువ చేసి చూపించారు. తర్వాత కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ విడివిడిగా మోడీకి ఇదే విషయమై లేఖలు పంపించారు. కేసుల మంచి చెడ్డలు ఏమైనా దర్యాప్తు సంస్థల తీరు పారదర్శకంగా నిష్పక్షపాతంగా లేదని పినరయి సోదాహరణంగా వ్యాఖ్యానించారు. ఇంతకూ పినరయి విజయన్ తన లేఖలో పేర్కొన్నట్టు ఈ కుంభకోణానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేదా నగదు కాదంటే డేటా దొరికినట్టు ఇంతవరకూ వెల్లడి కాలేదు. సిసోడియాను విడుదల చేయాలని కూడా స్టాలిన్ తన లేఖలో రాస్తే జరిగింది ఆయనను మరో సంస్థ ద్వారా కస్టడీలో కొనసాగించడం. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేయొచ్చని బిజెపి చోటా నాయకులు బెదిరిస్తూనే వున్నారు. ఈ లేఖల తర్వాతనే బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమార్తెల ఇళ్లపై దాడులు చేశారు. అంటే ఇదంతా కావాలని జరుగుతున్నదేనని స్పష్టమవుతుంది.

### ఇదే మోడీ న్యాయం

అదేపనిగా ప్రత్యర్థులపై దాడులు, దుష్ప్రచారాలతో లొంగదీసుకునే మోడీ ప్రభుత్వ పోకడలకు తోడు మీడియాలో పక్షపాత ధోరణుల వల్ల ఇడి, ఐటి, సిబిఐలను దుర్వినియోగ పరిచే త్రిశూల వ్యూహం తగినంతగా ప్రజల దృష్టికి రావడం లేదు. ప్రజాస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పార్టీలకూ సమానమైన హక్కులు వుంటాయనే సత్యం విస్మరించ బడుతున్నది. కేంద్ర దర్యాప్తు సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేయాలి. గతంలోనూ వీటిపై ఆరోపణలు వున్న మాట నిజమే గాని మోడీ హయాంలో వాటిని పూర్తి కీలుబొమ్మలుగా మార్చివేయడం సత్యం. సిబిఐ, ఇడి లకు అధిపతులను నియమించేప్పుడు సుప్రీం కోర్టు సూచనలు తోసిపుచ్చి తమకు లోబడివుండేవారిని సర్వీసు పొడగించి మరీ ఎంపిక చేస్తున్నారు. వారిని తమ ఇష్టానుసారం వేధింపులకు పాల్పడుతున్నారు. ముందే చెప్పినట్టు అస్మదీయులకు ఒక నీతి, తస్మదీయులకు మరో నీతి అంటున్నారు. తృణమూల్ నాయకులు సువేందు అధికారి, ముకుల్ రారు తమతో చేరగానే వారిపై దర్యాప్తులు ఆగిపోయాయి. తెలుగునాట కూడాకొందరు టిడిపి నేతలకు ఇదే విధమైన ఉపశమనం లభించింది. మరోవంక తమను వ్యతిరేకించే వారిపై నిరంతరాయంగా దాడులు, దర్యాప్తులు నాటకీయంగా సాగిస్తున్నారు. కేరళ వామపక్ష ప్రభుత్వంపైన ముఖ్యమంత్రిపైన కూడా బంగారం స్మగ్లింగ్ కేసు మోపాలని విఫలయత్నం చేసిన కేంద్రం దాన్ని ఏదో రూపంగా సాగదీస్తూనే వుంది. మోడీతో జోడీ లేదంటే ఇడి అన్నది ఇప్పుడు తారకమంత్రంగా మారింది. సంపన్న వ్యాపారవేత్తలు, వ్యాపారాలు గల సంపన్న రాజకీయ నేతలు స్వీయ రక్షణ కోసం బిజెపిని ఆశ్రయించితే రక్షణ దొరుకుతుందని భావిస్తున్నారు. మరోవంక మానవ హక్కుల కోసం ప్రజల కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సహా లేనిపోని దాడులకు, వేధింపులకు గురవుతున్నారు. న్యూస్ క్లిక్, క్వింట్‌తో సహా అనేక మీడియా సంస్థలను నడిపించడం దుర్భరంగా మార్చేశారు. ఇవేవీ ప్రజాస్వామిక లక్షణాలు కావు. ఇది ప్రభుత్వ పరిధులు దాటి రాజకీయపార్టీగా బిజెపి ఇష్టారాజ్యంగా మారుతున్నది. చాలామంది తప్పుగా భావిస్తున్నట్టు లేదా కొందరు వ్యాఖ్యాతలు చిత్రిస్తున్నట్టు ఇది అవినీతి నిరోధానికి సంబంధించిన అంశం కాదు. అవినీతి వ్యవహారాలకు ఆధారాలుంటే పార్టీల ప్రమేయం లేకుండా ఎవరిపైనైనా చర్య తీసుకోవాల్సిందే. శిక్షలు పడాల్సిందే. కాని ఒకవైపే చూడు అన్నట్టు తస్మదీయులను ఏరికోరి ఇబ్బంది పెట్టడం, వెంటబడి వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధం. మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేసే అధికారం గతంలో వలెగాక మామూలు అధికారులకు కూడా కట్టబెడుతూ చట్టాన్ని సవరించారు. ఇప్పుడు ఏ చిన్న అధికారి అయినా ఆరోపణ చేస్తే నిర్దోషిత్వం నిరూపించుకోవలసిన భారం నిందితులదే, ఇంతకన్నా తలకిందులు తర్కం మరొకటి వుండదు. దురదృష్టవశాత్తూ దీనికి సుప్రీం కోర్టు ఆమోదం కూడా పొందారు. కనకనే ప్రతిపక్షాలు సుప్రీంకోర్టుకు దీనిపై లేఖ రాసి పున:పరిశీలన కోరాయి. విచ్చలవిడిగా ఇడి కేసులు, దాడులు పెరగడానికి ఇదో ముఖ్య కారణం. కేసుల జాప్యం దీనికి తోడు. ఇటీవల న్యాయస్థానాలు కూడా ఇలాంటి తప్పు పోకడలను గుర్తించినా కేంద్రం వైఖరిలో మార్పు లేదు. ఆధారాలున్న అక్రమాలను చట్టప్రకారం విచారించి కోర్టుల ముందుంచాలి. అంతేగాని తామే తీర్పరులై దండనాయకులై ప్రతిపక్షాలపై విరుచుకుపడి లొంగదీసుకోచూడటం సహించరానిది.

## జనసేన చలో మచిలీపట్నం.. విజయవంతం చేయండి: మండల అధ్యక్షులు ఉంగరాల



గోకవరం ప్రజా పాలన మార్చి 13జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ మార్చి 14న జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన శ్రేణులకు అధినేత చలో మచిలీపట్నం పిలుపునివ్వడంతో జనసేన నాయకులు సభను విజయవంతం చేసేందుకు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. అధినేత ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర అత్యధికంగా జన సైనికులతో పాటు ఇతర పార్టీలో ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులను సైతం ఆకర్షించి మచిలీపట్నం వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగానే నియోజకవర్గం లో జనసేన పార్టీ శ్రేణులకు మచిలీపట్నం సభను విజయవంతం చేయాలని. మచిలీపట్నం వచ్చే వారికోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మండల జనసేన నాయకులు తెలిపారు. సూర్యచంద్ర పిలుపుమేరకు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఉ ంగరాల మణిరత్నం దోసపాటి సుబ్బారావు, పదిలం మురళి ఆధ్వర్యంలో గోకవరం మండలం నుండి వందల సంఖ్యలో పవన్ కళ్యాణ్ అభిమానులు జనసైనికులను మచిలీపట్నం సభను వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు జన సైనికులుఅందరిని సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్క జన సైనికుడు పాలుపంచుకుని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు...

## ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి.



నరసరావుపేట. మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల( స్పందన) కార్యక్రమంలో జిల్లాకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బొగ్గారపు మూర్తి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి వారిని కలిసి స్థానిక నరసరావుపేట గాంధీ పార్క్ ఎదురుగా ఉన్న 1979లో ఏర్పాటుచేసిన తాలూకా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నాలుగు కమర్షియల్ షాపులు మరియు ఒక మీటింగ్ హాలు ఉన్నాయని వాటిని కాకానికి చెందిన మాజీ గ్రామ పరిపాలన అధికారి ఎం. వెంకయ్య చౌదరి మరియు రవీంద్ర రంగయ్యలు కోర్టు స్టేల ఆధారంగా పెట్టుకుని గత కొంతకాలంగా ప్రభుత్వానికి చెల్లించవలసిన అద్దెలను చెల్లించకుండా అక్రమంగా షాపులు నిర్వహిస్తున్నారని అర్జీని జిల్లా కలెక్టర్ వారికి అందజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి ప్రభుత్వానికి సంబంధించిన రాబడిని చెల్లించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## భవిత సెంటర్లో తనిష్క పుట్టినరోజు వేడుకలు



గోకవరం ప్రజాపాలన మార్చి 13 గోకవరంలోని భవిత దివ్యాంగుల స్కూల్లో మహా న్యూస్ రిపోర్టర్ బత్తుల టింకు దంపతుల చిన పాప తనిష్క పుట్టినరోజు సందర్భంగా స్కూల్లో ఉన్న చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేసి పెన్నులు, టవల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ టీచర్స్ ఏ స్తేర్ రాణి మరియు మణి టీచర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.సర్వ శిక్ష ద్వారా నడపబడుతున్న భవిత సెంటర్ నందు సుమారు 21 మంది విద్యార్థులకు ప్రత్యేకమైన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ ఇలాంటి సందర్భాల్లో విద్యార్థులకు ఏ విధంగా అయినా సహకరించవచ్చని సూచించారు.

## వీరవల్లికి మద్దతుగా నిలిచిన తేదేపా నేతలు



నరసాపురం, మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి) : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖరుకు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, గుబ్బల నాగరాజు, వాతాడి ఉమామహేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, సంకు భాస్కర నాయుడు, పాలూరి బాబ్జి, అందే రామకృష్ణ, పెంద్ర శ్రీను, సంకరపు వెంకటేశు లు, మల్లాడి మూర్తి, జక్కం కాశి తదితరులు పాల్గొన్నారు.

# దిశ మొబైల్ టాయిలెట్ వాహనాలను ప్రారంభించిన పేర్ని నాని, జిల్లా ఎస్పీ



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన మార్చి 13: సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో స్థానిక మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) , జిల్లా ఎస్పీ పి జాషువా కలిసి మచిలీపట్నం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి బ్రీత్ అనలైజర్స్, 130 స్టాపర్ బోర్డ్ లను అందజేసి, నిరంతరం బయట విధుల్లో నిమగ్నం అయ్యే మహిళా పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి సౌలభ్యం కోసం ప్రత్యేకంగ జిల్లాకు కేటాయించబడిన దిశ మొబైల్ వాష్ రూం వాహనాన్ని, దిశ అవేర్నెస్ సంబంధించిన వాహనాన్ని ప్రారంభించారు. వీటి ద్వారా ప్రతి మహిళను అవగాహన కల్పించడం మరియు విధులకు హాజరయ్యే మహిళ సిబ్బంది వాష్రూమ్స్ వినియోగంలో ఇబ్బంది పడకుండా ఉండటానికి మొబైల్ వాహనం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ ఈరోజు స్టాపర్ బోర్డులను, బ్రీత్ అనలైజర్ లను, దిశ మొబైల్ వాహనాలను ప్రారంభించడానికి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. 2020 సంవత్సరంలో రాష్ట్ర భద్రత సలహా మండలి ద్వారా ఎంపిక కాబడిన వాటిని ఈరోజు మచిలీపట్నం ట్రాఫిక్ పోలీస్ వారికి అందజేయడం జరిగింది. రహదారి ప్రమాదాలను నివారించడం కోసం ప్రత్యేకంగా స్టాపర్ బోర్డులను ఏర్పాటు చేయించి మచిలీపట్నం ట్రాఫిక్ పోలీసులకు కేటాయించడం జరిగిందని, అలాగే మద్యం తాగి వాహనాలు నడిపే వారిని నిలువరించడం కోసం బ్రీత్ అనలైజర్స్, వాహన వేగాన్ని నియంత్రించి మితిమీరిన వేగంతో ప్రయాణించకుండా నియంత్రిం చేందుకు స్పీడ్ గన్స్, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించేందుకు ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ను సుమారు 6 కోట్ల రూపాయల బడ్జెట్తో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే గుడివాడ సబ్ డివిజన్కు కూడా ట్రాఫిక్ నివారణకు రెండు కోట్ల రూపాయల విలువైన ట్రాఫిక్ ఎక్విప్మెంట్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే దిశా మొబైల్ వాహనాలను మహిళా సిబ్బంది యొక్క సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఈరోజు ప్రారంభోత్సవం చేయడం నిజంగా సంతోషకరమైన అంశమని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉ ందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఈరోజు గౌరవ స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని వారు రవాణా శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కృష్ణాజిల్లా పోలీస్ శాఖ నందు ట్రాఫిక్ నియంత్రణ కోసం శాంక్షన్ చేసిన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను ఈరోజు ఆయన చేతుల మీదుగా అందజేయడం చాలా సంతోషంగా ఉంది. ఈరోజు 130 ట్రాఫిక్ స్టాపర్ బోర్డులను నాని చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ మచిలీపట్నం వారికి అందజేయడం జరిగింది. ఈ స్టాపర్ బోర్డులు ట్రాఫిక్ నియంత్రణలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయి. ఒక్కొక్క స్టాపర్ బోర్డు ఒక పోలీస్ సిబ్బందితో సమానం. రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం, డ్రంకన్ డ్రైవ్ నియంత్రించడానికి బ్రీత్ అనలైజర్స్ కూడా ట్రాఫిక్ సిబ్బందికి అందజేయడం జరిగింది. మరి ఎక్కువగా మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు తాగి వాహనాలు నడుపుతున్నందున రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లుగా గుర్తించడం జరిగింది. బ్రీత్ అనలైజర్స్ ద్వారా మద్యం తాగిన వారిని గుర్తించడంతో రహదారి ప్రమాదాలను కొంతమేర నివారించగలం. మహిళ పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఇబ్బంది పడకూడదని నేపథ్యంలో రాష్ట్ర పోలీస్ శాఖ నుండి కృష్ణా జిల్లా పోలీస్ కేటాయించబడిన దిశ మొబైల్ వాహనాలను ఈరోజు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. కృష్ణాజిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమాన్ని చూడడంలో ఎల్లవేళలా ముందుంటామని ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విజయవాడ బాపు మ్యూజియం ఆధునికీకరణ గురించి లోక్ సభ నందు ప్రశ్నించిన ఎం పి బాలశౌరి



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన మార్చి 13:సోమవారం జరిగిన పార్లమెంట్ సమావేశం లో కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక,పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలోని బాపు మ్యూజియం పటిష్టత మరియు ఆధునీకరణ కోసం నిధులు మంజూరయ్యాయన్నది నిజం కాదా,అలా అయితే, దాని వివరాలు మరియు పై మ్యూజియం ఆధునికీకరణ యొక్క స్థితి మరియు పురోగతి,ఈ ప్రయోజనం కోసం 2019-20 %డ% 2020-21లో ఏదైనా ఫండ్ మంజూరు చేయబడిందా,అలా అయితే, దాని వివరాలు? గురిచి తెలిపిన విధంగా ప్రశ్నించడం జరిగింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక,పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి వ్రాత పూర్వకంగా తెలియ చేశారు. సాంస్కృతిక శాఖ నిధులు మంజూరు చేసి విడుదల చేసింది. విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్‌లోని బాపు మ్యూజియం బలోపేతం మరియు ఆధునీకరణ/అభివృద్ధి కోసం మ్యూజియం గ్రాంట్ పథకం కింద ప్రాజెక్ట్ వ్యయంలో 80% అనగా 640.00 లక్షలు మంజూరు చేయడం జరిగింది. మ్యూజియం 19 సి ఎ డి వరకు చెందిన పురాతన వస్తువులను 7 గ్యాలరీలలో ప్రీ-ప్రోటో మరియు ప్రారంభ చారిత్రక వస్తువులు, కుండలు, నాణేలు, శాసనాలు, వస్త్రాలు, పెయింటింగ్‌లు, బిద్రి %డ% సెలడాన్ వేర్ మొదలైన వాటిని ప్రదర్శిస్తుంది. అలాగే మ్యూజియంలో ఇమ్మర్సివ్ ప్రొజెక్షన్ థియేటర్, ఆగ్మెంటెడ్ రియాలిటీ , వర్చువల్ రియాలిటీ మొదలైన అధునాతన డిజిటల్ ఇంటరాక్టివ్ డిస్‌ప్లే టెక్నాలజీలను కూడా అమలు చేసింది. మ్యూజియం పనులు పూర్తి కబాడీ 2020 అక్టోబరులో గౌరవనీయులైన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిచే ప్రారంభించబడింది. మ్యూజియం ఆధునీకరణ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలోని బాపు మ్యూజియంకు మ్యూజియం గ్రాంట్ పథకం కింద 2017-18 ఆర్థిక సంవత్సరం లో మొదటి విడతగా 320.00 లక్షలు, 2019-20 లో రెండవ విడతగా 160.00 లక్షలు, 2020-21 లో తుది విడతగా 160.00 లక్షలు వెరసి మొత్తం 640.00 లక్షల నిధులు మంజరు చేయడం జరిగిందని మంత్రి తెలియ చేశారు.

## వైసీపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారు: ఎమ్మెల్యే గ్రంధి




భీమవరం, మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు కౌరు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ లు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు వేసేందుకు వచ్చిన శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీకి బలంలేదని అందుకే పోటీ చేయలేదని అయితే ఇండిపెండెంట్లకు మద్దతిచ్చి చేతకాని పార్టీగా తెలుగుదేశం పార్టీ మిగిలిందని ఆయన విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగినప్పుడు తమ పార్టీకి తగినంత బలం లేదని ఆనాడు తెలుగుదేశం పార్టీ నాయకుల కోరికపై తాము నామినేషన్ వేయకుండా వారికి సహకరించడం జరిగిందని అన్నారు. నేడు ఈ ఎమ్మెల్సీల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి బలంలేదని అయినా తమ పార్టీ అభ్యర్థులకు సహకరించకుండా ఇండిపెండెంట్లకు మద్దతు ఇచ్చి పోలింగ్ జరిగే విధంగా వ్యవహరించారని వెల్లడించారు. రాజకీయాల్లో సంప్రదాయం అనేది చాలా మంచి పద్ధతని కానీ తెలుగుదేశం పార్టీకి రాజకీయాల్లో సంప్రదాయాలు, విలువలు ఉండవని ఆపార్టీ అధినేత చంద్రబాబు వ్యవహారశీలి మరోసారి తేటతెల్లమైందని అన్నారు. ముందుగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎంపీటీసీలు, జడ్పిటిసిలతో గ్రంధి శ్రీనివాస్ సమావేశమై అందరూ కలిసి పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు వంకా రవీంద్రనాథ్, కౌరు శ్రీనివాస్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయం కార్యక్రమంలో భాగంగా టిప్పర్ వాహనం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో “నవోదయం” జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రజలకు ఉపాధిని కల్పించి, ఆర్థిక సహకారం అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణ లో సోమవారం జగనన్న బడుగు వికాసం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సహకారం తో పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, గుండాలపాడు గ్రామానికి చెందిన కంభం పాటి బాలయ్య గత నెల ఫిబ్రవరిలో “నవోదయం” జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా “టిప్పర్ వాహనం” కోసం ధరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో రూ.54 లక్షల విలువ చేసే “టిప్పర్ వాహనం” ను బ్యాంకు ద్వారా తగిన రుణం పొంది, ప్రభుత్వ సబ్సిడీ 45% శాతం లబ్ది దారునికి లభించనుందని నవోదయం నోడల్ అధికారి సంజీవ రావు తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన టిప్పర్ ను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ లు కొబ్బరి కాయ కొట్టి వాహనాన్ని ప్రారంబించారు. జిల్లాలో అర్హత కలిగిన పేదలు ప్రభుత్వం అందిస్తున్న సహకారం తో జీవన విధానంలో మార్పు రావాలని కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబులు నాయుడు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు,నవోదయం నోడల్ అధికారి సంగీత రావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయప్రోలు సుబ్బారావు 131వ జయంతి



బాపట్ల ప్రజాపాలన మార్చి13:రాయప్రోలు సుబ్బారావు 131వ జయంతి సందర్భంగా బాపట్ల మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పీసీ సాయిబాబా మాట్లాడుతూ రాయప్రోలు సుబ్బారావు (1892-1984) ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శకులు. ఆయనను అభినవ నన్నయ అని పిలుస్తారు . అతను 1965 లో తన కవితా రచన మిశ్ర మంజరి కోసం తెలుగు రచయితలకు సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నాడు. బాపట్ల కాకుమాను మండలం, గార్లపాడు గ్రామంలో జన్మించారు . అతని మేనమామ అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రి మొదట అతనికి సంస్కృతం మరియు తెలుగు నేర్పించారు. అతను బాపట్లలోని బోర్డ్ హైస్కూల్‌లో చదివాడు మరియు తరువాత కాకినాడ మరియు రాజమండ్రిలలో విద్యాభ్యాసం చేశాడు .హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం 1919లో ప్రారంభమైంది. ఈ విభాగానికి 25 ఏళ్లపాటు ప్రొఫెసర్‌గా, అధిపతిగా ఉన్నారు . ఖండవల్లి లక్ష్మీ రంజనం , దివాకర్ల వెంకట అవధాని, బి. రామరాజు మరియు సి. నారాయణ రెడ్డి అతనితో అధ్యాపకులుగా పనిచేశారు. ఈపీటమెక్కినా ఎవరిమానినా,పొగడరా నీతల్లి భూమి భారతిని,నిలుపర నీజాతి నిండు గౌరవము అని చెప్పినటువంటి కవి రాయప్రోలు సుబ్బారావు. సంస్కృత రచనలపై అతిగా ఆధారపడిన తెలుగు కవిత్వాన్ని స్వతంత్ర రచనలవైపు మళ్ళించాడు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి. రాజశ్రీ, ఫోరమ్ కార్యదర్శి డా.పీసీ సాయిబాబు, ఉపాధ్యాయులు కె శ్రీనివాసరావు, సత్యనారాయణరావు,మూర్తి, జాన్ సయేద్, సాధిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వాసులు ఇచ్చే ఫిర్యాదులు అధికారులు తక్షణమే పరిష్కరించాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తే టి



పల్నాడు జిల్లా . నరసరావుపేట. మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి) కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్ నందు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ వినతులను అందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ప్రజల అందించిన ఫిర్యాదుల్లో భూ సమస్యలు, పెన్షన్లు, ఇంటి నివేశన స్థలాలు, ఉద్యోగ,ఉపాధి, రుణాలు, మౌలిక వసతులు కల్పించాలని పలువురు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. ప్రజల సమస్యలను విన్న జిల్లా కలెక్టర్ వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పల్నాడు జిల్లాలోని ఆయా మండలాలలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు పరిశీలించి, వారికి వెంటనే పరిష్కార మార్గం చూపించాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల తో వచ్చే వారిని పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని హితవు పలికారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 108 మంది ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (స్పందన) కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు లు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసి, వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలకు పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున ఆత్మకూరు శ్రీనివాసరావు (గోల్డ్ శ్రీను) ఉచిత భోజనాన్ని అందజేశారు. సమాధానం చేసిన దాత శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభ సందర్భంగా జాతీయ రహదారిపై ర్యాలీలు, సభలు నిర్వహించడానికి అనుమతి లేదు





మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన మార్చి 13:ఈనెల 14-3-2023 వ తేదీ మంగళవారం నాడు మచిలీపట్నం మండల పరిధిలోని సుల్తానగర్ నందు నిర్వహించ తలపెట్టిన జనసేన పదో ఆవిర్భావ సభ సందర్భంగా విజయవాడ నుండి మచిలీపట్నం వెళ్ళు జాతీయ రహదారి నెంబర్ 65 పై ర్యాలీలు గాని, బహిరంగ ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు . కృష్ణాజిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నది. జాతీయ రహదారి గుండా ప్రయాణాలు సాగించే సామాన్య ప్రజానీకానికి, అత్యవసర సర్వీసులైన మెడికల్, ఫైర్, ఇతర వాహనాలకు ఎటువంటి అంతరాయం కలిగించరాదు. పోలీసు వారి అనుమతులకు విరుద్ధంగా ర్యాలీలు గాని, బహిరంగ ప్రదర్శనలు గాని నిర్వహిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని కృష్ణాజిల్లా ఎస్పీ పి. జాషువా పత్రికా ముఖంగా తెలియపరిచారు.

### తెలుగు భాష సత్తా చాటిన నాటునాటు: డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం, మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి) :దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వం వహించిన ఆర్ఆర్ ఆర్ చిత్రంలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం తెలుగు జాతి ఆనందించ దగ్గ, గర్వించదగ్గ రోజని చరిత్రపుటల్లో అజరామంగా నిలిచిపోయే రోజని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డ్ రావడమంటే తెలుగు భాషకు, తెలుగు జాతి ఖ్యాతికి అంతర్జాతీయ యవనికపై పట్టం కట్టినట్లేనని పేర్కొన్నారు. తెలుగు పాట ప్రాముఖ్యతను నాటునాటు పాటతో ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన ఆర్ఆర్ఆర్ సినిమా యూనిట్ సభ్యులందరికీ అందరికీ ఆమె అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన ఆస్కార్ అవార్డును తెలుగు జాతి ముంగిటకు తీసుకొచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమా నిర్మాత డి.వి.వి దానయ్య, దర్శకుడు రాజమౌళి, స్వరకర్త కీరవాణి, గీత రచయిత చంద్రబోస్, నృత్య దర్శకుడు ప్రేమ్ రక్షిత్, తమ నృత్యంతో మరింత వన్నెలద్దిన ప్రముఖ కథానాయకులు రామ్ చరణ్, జూ.ఎన్టీఆర్, యూనిట్ డైరక్టర్ కార్తికేయ, నాటు నాటు పాటను ఆలపించిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, కాస్ట్యూమ్ డిజైనర్ రమా రాజమౌళిలకు ఆమె అభినందనలు తెలిపారు. నాటు నాటు పాట తెలుగుజాతి మట్టి వాసనలను, తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలను, పల్లె సొగసులను ప్రపంచం నలుమూలలకు తీసుకెళ్ళి ఆస్కార్ అవార్డుతో ప్రతి తెలుగోడికి, భారత జాతికి గౌరవాన్ని తీసుకువచ్చిన రాజమౌళి టీముకు డాక్టర్ రాజ్యలక్ష్మి శుభాభినందనలు తెలిపారు.

## విద్యార్థులతో కిక్కిరిసిన పల్నాడు ఐనాక్స్



కారంపూడి..మార్చ్13...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని సార్ సినిమా తిలకించేందుకు విద్యార్థులు తరలిరావడంతో పల్నాడు ఐనాక్స్ థియేటర్ కిక్కిరిసింది.సార్ సినిమా విద్యార్థులు చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులతో ఎలా ఉండాలి, చదువు వ్యాపారం కాదు విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించి వారి భవిష్యత్తుకు ఎలా బాటలు వేసుకోవాలో సినిమాలోని సన్నివేశాలు చక్కగా చూపించడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. సార్ సినిమాను విద్యార్థులు వీక్షించి ఎంతో బాగుందని చిత్ర నిర్మాత, దర్శకడు తో పాటు ప్రతి ఒక్క ఆర్టిస్టుకు విద్యార్థులు, స్కూల్ యాజమాన్యాలు ధన్యవాదములు తెలియజేశారు. యాజమాన్యం ఉ పాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు విద్యార్థులు ప్రతి ఒక్కరు తప్పక చూడాలని వారి తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి ఈ సినిమాను చూసి విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సార్ సినిమా ప్రజల్లో విద్యార్థుల్లో ఎంతో చైతన్యం కల్పించిందని తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ వేల్పుల పద్మకుమారి

పెనుగంచిప్రోలు మార్చ్ 13ప్రజాపాలన ప్రతినిధి: గ్రా మంలో తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లు ముగిసిన సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ పనులను సర్పంచ్ వేల్పుల పద్మకుమారి పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో నెలకొన్న చెత్తాచెదారాన్ని ఇతర పారిశుద్ధ కార్యక్ర మాలను యధాస్థితికి తీసుకురావడానికి పంచాయతీ కా ర్యదర్శి జీ శ్యాంబాబు సమక్షంలో బ్లీచింగ్ ఫాగింగ్ త దితర పారిశుద్ధ పనులను చేపట్టారు ఈ కార్యక్ర మ ములో సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కాకాని ప ద్మ నియోజకవర్గ యువజన నాయకులు రంగిశెట్టి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురం లో 40 మంది విద్యార్థులు అస్వస్థకు గురి

### కారకులపై కఠిన చర్యలు తీసుకుంటాం: జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా



అమలాపురం మార్చి13 ప్రజాపాలన ప్రతినిధి.అమలాపురం లో 40 మంది విద్యార్థినీ విద్యార్థులు పోగ కారణంచే అస్వస్థకు గురయ్యారు, స్థానిక జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా స్పందించి విద్యార్థిని విద్యార్థులను పరామర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక మండల పరిధిలోని బండారులంక గ్రామంలో విజిడమ్ ప్రైవేట్ పాఠశాల ప్రహరీ గోడ వెలుపల సోమవారం ఉదయం 10 గంటలకు కొంతమంది వ్యక్తులు చెత్తాచెదారం, పాత వాహనాలను తగులబెట్టడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు వ్యాపించి పాఠశాల పై అంతస్తులో ఉన్న 40 మంది విద్యార్థినీ విద్యార్థులు పొగ మరియు కాలుష్యం వ్యాపించడం మూలంగా అస్వస్థకు గురయ్యారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంఘటన చోటు చేసుకున్న వెంటనే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న వారిని పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక బండారు లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ఫస్ట్ ఎయిడ్ చికిత్సను అందించారని ఆయన తెలిపారు. వీరిలో 29 మంది ఫస్ట్ ఎయిడ్ చికిత్స అనంతరం సాధారణ స్థితికి చేరుకున్నారని ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించినప్పటికీ 11 మంది విద్యార్థిని విద్యార్థులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నందున స్థానిక ప్రాంతీయ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్సను అందించడం జరుగుతో ం%దన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక ఏరియా ఆసుపత్రి సందర్శిం చి 11 మంది విద్యార్థులతో మరియు వారి తల్లిదండ్రులతో సంప్రదించి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించడం జరిగిందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య సేవలకు సమన్వయ అధికారిని పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం దుర్గారా వు దొర ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు లు ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షించడం జరుగు తోందన్నారు. 11 మంది విద్యార్థులకు ఆక్సిజన్ సరఫరా మరియు బెడ్లు కేటాయించడం జరిగిందని రెండు మూడు గంటల్లో మీరు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉందని వైద్యు లు ధ్రువీకరించా రన్నారు. మరోవైపు ఈ సంఘటన కు కారకులైన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని సాయంత్రం లోపు వీరిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో ఆర్డీవో వసంతరాయుడు జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారిని పద్మశ్రీ రాణి, ఆసుపత్రి వైద్యులు, స్థానిక నాయకులు చెల్లిపోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వితంతుపై దాడిని ఖండించిన ఎంఐఎం జై బీమ్ భారత్ పార్టీ అమరావతి రజక ఐక్యవేదిక



పల్నాడు జిల్లా. నరసరావుపేట.మార్చి 12.(ప్రజాపాలన ప్రతినిధి,,) నరసరావుపేట రూరల్ లీగంగుంట్ల కాలనీ లోని దర్గా దగ్గర నివాసం ఉంటున్న విదంతు మహిళా మదరాజు వెంకటరమణ, ఆమె కుమారుడు బాలాజీ 9వ తరగతి, లపై అతి కిరతకంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా, ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి జై బీమ్ భారత్ పార్టీ నాయకులు జాన్ పాల్ అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు వెంకటస్వామి సత్యం కోటేశ్వరరావు, తదితరులు నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాద్యుతురాలు కలిసి దాడికి కారణాలు తెలుసుకొని, దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు సభ్యసమాజంలో విధంతువు బయట తిరగగూడదా తిరిగితే ఏదో జరుగుతుందా మన సమాజం, ఏ యుగం లో వుందో అర్థం కావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు రజక కులానికి చెందిన వెంకటరమణ,, లక్ష్మి నారాయణ దంపతులకు 3గురు సంతానం ఏడాది క్రితం నారాయణ చనిపోవడం జరిగింది, ఆ ముగ్గురు పిల్లల కోసం కూలి పని చేసుకుంటూ పిల్లల చదివించుకుంటుంది ఆమె ఉంటున్న ఇంటిపై కానేసిన మధిర సతీష్ రెడ్డి భార్య మంగమ్మ కుమారుడు కుమార్తె కలసి చీటికీ మాటికీ ముండమోపి దాన నీవు బజారు లో తిరగబాకు మాకు దళిద్రం అని టిత్తు నిన్న సాయంత్రం దాడికి పాల్బడటం దారుణం అని అన్నారు కాబట్టి బాధ్యత, కుటుంబానికి రూరల్ పోలీస్ వారు రక్షణ కల్పించి వారికీ న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి జై బీమ్ భారత్ పార్టీ నాయకులు జాన్ పాల్, అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి సత్యం, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కలెక్టర్రేట్ లో 180 ఆర్జీలు

### అర్జీదారుల పట్ల స్పందించే తీరు క్రియాత్మకంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం మార్చి 13 ప్రజాపాలన ప్రతినిధి :సోమవారం స్థానిక అంబేద్కర్ కోనసీమ కలెక్టరేట్ స్పందన హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 180 మంది అర్జీదారులు తమ తమ సమస్యలను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర మరియు జిల్లారెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబులకు అందించారు. ఈ స్పందన కార్య క్రమంలో దివ్యాంగ ,వృద్ధాప్య వితంతు, సామాజిక భద్రతా పింఛన్లు, ఆరోగ్య సమస్యలు, రెవెన్యూ తదితర సమస్యలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి నిబంధనకు లోబడి సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని స్పష్టం చేశారు ఒక దఫా దాఖలు చేయబడిన అర్జీ మరలా పునరావృతం కాకుండా గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు గైకొనాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రామ మండల డివిజన్ స్థాయిలలో స్పందన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున అర్జీదారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేదని గ్రామస్థాయి సమస్యలు గ్రామస్థాయిలోను, మండల స్థాయి సమస్యలు మండల స్థాయిలోనూ డివిజన్ స్థాయి సమస్యలు డివిజన్ స్థాయిలోనూ స్పందన కార్యక్ర మాలలో సమర్పిస్తూ పరిష్కార మార్గాలు కోరాలని ఆయన సూచించారు. అర్జీదారిని సంతృప్తే ధ్యేయంగా స్పందన కార్యక్రమాల నిర్వహణ ఉ ండాలని ఆయన స్పష్టం చేశారు. అందిన అర్జీలపై సకాలంలో విచారణ చేపట్టి నిబంధనకు లోబడి అర్జీదారులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని ఆయన సూచించారు.తొలుత స్పందన గ్రీవెన్స్ హాలు వద్ద చెందాడ గరువు ఎంపీటీసీ మోటూరు కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా ఇంజనీర్ ఎం బాబురావు డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ డి సి హెచ్ ఎస్ పద్మశ్రీ రాణి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గా రావు దొర, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఏ జైపాల్ పంచాయతీరాజ్ కె చంటిబాబు డ్వామా పీడీ మరియు డిపిఓ ఇంచార్జ్ ఎస్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె నాగేశ్వరరావు, జల వనరుల శాఖ ఈ ఈ డివి రామగోపాల్, సిపిఓ వెంకటేశ్వర్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టి వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి, ట్రాన్స్కో ఈ రవికుమార్ డిఎస్ఓ ఏ పాపారావు డీఈవో ఎం కమల కుమారి, ఎల్ డి ఎం లక్ష్మీనారాయ ణ, డి ఐ పి ఆర్ ఓ కె. లక్ష్మీనారా యణ, జిల్లా మత్స్య శాఖ జెడి షేక్ లాల్ మహమ్మద్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పద్మనాభం, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ చదువుతున్న పేద విద్యార్థికి15,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఖజావాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 13. (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట మండలం చిన్న తిరగ పాలెం గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన షేక్ అఫ్రిది శ్రీకాకుళం నిమ్స్ కాలేజ్ నందు ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతుండగా నాలుగు సంవత్సరాల నుంచి ఆర్థిక సహాయం చేసిన ఖాజావలి మాస్టారు ఇంతే కాకుండా పేద విద్యార్థిని విద్యార్థులకు చాలామందికి ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని అలానే మీరు కూడా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి వచ్చి పేదవారికి సహాయపడే విధంగా ఉండాలని తెలిపారు ఈ సందర్భంగా షేక్ అఫ్రిది మాట్లాడుతూ ఆర్థిక సాయం చేసిన ఖాజావలి మాస్టారు కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో షేక్ సుభాని సయ్యద్ ఖాజా షేక్ ఆదం పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలి



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి) మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేయాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ తోలేటి శివశంకర్ కి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల హామీగా మెగా డీఎస్సీ విడుదల చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేస్తానని చెప్పడం జరిగిందని, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎంతో కష్టపడి BED,DED లు చదివి వేలకు వేలు ఫీజులు కడుతూ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ లో తీసుకుంటున్న నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. చదువుకున్న ఉద్యోగం లేకపోవడంతో పెద్ద వయసులో ఉన్న తల్లిదండ్రులకు భారమవుతున్నామనే ఆలోచనతో నిరుద్యోగులు మానసికంగా కృంగిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మెగా డీఎస్సీ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నరసరావుపేట ఏరియా కార్యదర్శి గుండాల శ్రీ హర్ష పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విధ్వంసకర పాలన కొనసాగుతుంది



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి.): రాష్ట్రంలో జగన్ రెడ్డి నేతృత్వంలోని విధ్వంసకర పాలన సాగుతోందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు విమర్శించారు.నరసరావుపేట పట్టణంలోని స్థానిక 31వ వార్డు మహాలక్ష్మి నగర్ నందు "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ కి అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ...వైసీపీ అధికారంలోకి వచ్చాక వ్యవస్థలను అవస్థ పెట్టి రాష్ట్ర అభివృద్ధిని పాతాళంలోకి తొక్కిందని దుయ్యబట్టారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కమీషన్ల కక్కుర్తి తో కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరిమి వేసి యువకులను నిరుద్యోగులుగా మార్చివేశారన్నారు.జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా జగన్ యువతను నయవంచన చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమూర్తులకు,ఎన్నికల కమిషనర్లకు కులాలను ఆపాదించి రాజ్యాంగబద్ధ వ్యవస్థల పై,రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల పై దూషణకు పాల్పడి రాష్ట్రం పరువు తీసారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మడకా ప్రసాద్,చింకా రవి,పూజల చౌదయ్య, గఫార్,బాజీ,ముప్పాళ్ల బుజ్జి,బొల్లా బాబు,కళ్యాణం రాంబాబు,పుట్టా సుబ్బారావు,దండే శంకర్,ఉమా శంకర్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దామోదర్ పై దాడి.

తిరుపతి జిల్లా... శ్రీకాలహస్తి ప్రజాపాలన న్యూస్:శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టీడీపీ ఇంఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ మాజీ సర్పంచ్ దామోదర్ పై దాడి.ఏర్పేడు పోలింగ్ బూత్ వద్ద టిడిపి ఇంఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి బిసి నా కొడుకులు మీరు కాళ్ళ దగ్గర ఉండాలంటూ రచ్చ.టిడిపి ఓటమి భయంతోనే ఈ విధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై గొడవ పడుతున్నారని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం తెలిపారు. బొజ్జల సుధీర్ రెడ్డి గర్వం అహంకారంతో పాటుపడుతున్నారు.

## రామాలయం ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట మార్చి 13 ప్రజాపాలన ప్రతినిధి మం డలపరిధిలో మల్కాపురం గ్రామంలో రామాలయం దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారుఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ నాయకులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు మార్చ్ 13 ప్రజాపాలన ప్రతినిధి: మం డలపరిధిలో తుర్లపాడు గ్రామం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో మాజీ శాసనస భ్యురాలు తంగిరాల సౌమ్య నాడు స్థానిక తెదేపా శ్రే ణులతో కలసి పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ 200 రోజులు పూర్తి చేసుకున్న సం దర్భంగా కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



నందిగామమార్చ్ 13 ప్రజాపాలన ప్రతినిధి అన్నక్యాం టీన్ ప్రారంభించి 200 రోజులు పూర్తి చేసుకున్న సంద ర్భంగా గాంధీ సెంటర్ అన్న క్యాంటీన్ నందు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శ్రీరామ్ రాజగోపాల్ తాత య్య ఆధ్వర్యంలో కేకును కోసి పంచారు అనంతరం నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు రోగుల కు టోకెన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు విరివిగా పా ల్గొన్నారు

## వరి రైతుల ధాన్యం బకాయిలు చెల్లించాలని ఆర్డీవో కి వినతి పత్రం అందజేసిన తంగిరాల సౌమ్య ,శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



నందిగావు వూర్చ్ 13 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం గాంధీ సెంటర్ నందు వరి రైతుల ధాన్యం కొనుగోలు బకాయిలను వెంటనే చెల్లించాలని రైతులు,రైతు నా యకులు మరియు తెదేపా నేతలతో కలిసి బిక్షాటన కార్యక్రమంలో వూజీ శాసనసభ్యులు శ్రీ శ్రీరామ్ రాజ గోపాల్ తంగిరాల సౌమ్య పాల్గొని అనంతరం రెవి న్యూ డివిజనల్ వారి కార్యాలయంలో ఆర్డిఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూజగన్ రెడ్డి ప్రభుత్వం ఒక గుడ్డి ప్రభుత్వం అనిఎద్దే వాచేశారు.ధాన్యాన్ని రైతుల వద్ద కొనుగోలు చేసి మూడు నెలలుకావస్తున్న దాని తాలూకా చిల్లి గవ్వ కూడా రైతు ఖాతాకు జమ కాలేదన్నారుఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ధాన్యం రైతుల నగ దును వెంటనే వారి ఖాతాలకు జమ చేయాలి అలానే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.

# గోదావరి జలాల అనుసంధానం వెనుక మోది రాజకీయ కుట్ర దాగి వుంది

**రాష్ట్ర ప్రయోజనాల పట్ల జగన్, చంద్రబాబు ల మౌనం క్షమించరానిది**
**పోలవరం ప్రాజెక్ట్ చేపట్ట కుండా గోదావరి జలాలు కావేరి నదికి అనుసంధానం చేయటం తగదు**
**జల వనరులు అనుసంధానం ముసుగులో మోది సర్కార్ కార్పోరేట్ శక్తులకు మేలు చేస్తుందా !**
**మేడా శ్రీనివాస్ ఆవేదన, రాష్ట్రీయప్రజా కాంగ్రెస్**



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: కవితను కాపాడు కోవటానికి జల వివాదాలకు ఆజ్యం పోస్తున్న కేసీఆర్ పట్ల తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజలు అప్రమత్తంగా వుండాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆరోపణ చేసారు. మహానది గోదావరి నదుల అనుసంధానం కాకుండా గోదావరి - కావేరి జలాలు అనుసంధానం చేయుటకు మోది సర్కార్ కుట్ర చేస్తుందని,నదులు అనుసంధానం ముసుగులో ఆంధ్రప్రదేశ్ ను ఎడారిగా మార్చే కుట్ర జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ కు గోదావరి జలాలు ప్రకృతి ఇచ్చిన వరం అని, ఇప్పటికే జల వనరులు అడుగంటి పోతున్నాయని, ఎక్కువ శాతం పారిశ్రామిక అవసరాల కోసం గోదావరి జలాలును తీవ్రంగా కలుషితం చేస్తున్నారని, త్రాగునీరు విష పూరితంగా మారుతుందని, గోదావరి జలాల ప్రయోజనాలు రైతులకు సరైన రీతిలో దక్కక పోవటంతో రైతాంగం బక్కచిక్కి పోతున్నారని, కేంద్రం ఒత్తిడితో నదుల అనుసంధానం కై ఏర్పడిన హైదరాబాద్ లో గల టాస్క్ ఫోర్స్ కమిటి అవినీతికి లోబడి గోదావరి, కావేరి జలాలు అనుసందానానికై చక చక నివేదికలు కేంద్రానికి వంపుతున్నారని, నేరుగా ఇచ్ఛంపల్లి నుండి గోదావరి జలాలను కావేరి నదికి అనుసంధానం చేస్తే గోదావరి జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం వుందని, గోదావరి ప్రాంత రైతులు తీవ్రమైన నష్టానికి గురయ్యే ప్రమాదం వుందని, తొలుత కేసీఆర్ ఒరిస్సా రాష్ట్ర మహానదిని గోదావరి నదికి అనుసంధానం చేసిన తదుపరి కావేరి నదికి అనుసంధానం చేస్తేనే జల వివాదాలు ఉత్పన్నం కావు అన్న కేసీఆర్ నేడు మాట మార్చి రాజకీయ కుట్రలతో అంతర్గతంగా మోది సర్కార్ కు కీలుబొమ్మగా మారారని, అమాయక ప్రజల మధ్య మరో జల వివాదాలకు ఆజ్యం పోస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ను ఎడారిగా మార్చే విధంగా మోది సర్కార్ కుట్రలు కుతంత్రాలు చేస్తున్నా జగన్, చంద్రబాబు లు మౌనంగా ఉండటం క్షమించరాని నేరంగా భావించాలని, హైదరాబాద్ లో వ్యాపారాలు , ఆస్తులను పెంచుకోవటానికి, దాచుకోవ టానికి, కాపాడుకోవటానికి ఆంధ్రప్రదేశ్ హక్కులను మోది సర్కార్ కు తాకట్టు పెడుతున్న జగన్, చంద్రబాబు లు చరిత్ర హీనులుగా మిగులుతారని, అశాస్త్రీయ మైన నదుల అనుసంధానంతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు పెను ప్రమాదం పొంచి వుందని తెలిసి కూడా చంద్రబాబు, జగన్ లు మౌనం వహించటం క్షమించరానిదిగా భావించాలని, ఆంధ్రప్రదేశ్ శికండి కేసీఆర్ మోదీతో రహస్య మంతనాల ద్వారా గోదావరి జలాలకు ముప్పు తెచ్చి జాతీయ పార్టీ హీరోగా చలామణి అవుదామనే కుయుక్తులు పన్నుతున్నారని, ఒరిస్సా మహానదిని గోదావరి నదికి అనుసంధానం చేయకుండా గోదావరిని ఒక్కటే నేరుగా కావేరి నదికి అనుసంధానం చేస్తే తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అంతర్యుద్ధం వచ్చే ప్రమాద ఘటికలు వున్నాయని, అబద్దాలు, మోసాల్లో గిన్నిస్ రికార్డ్ దాటిన సిగ్గులేని కేసీఆర్ తో ఇరు రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా వుండాలని,కేసీఆర్ ఒక మాయల మాంత్రికుడని, నీళ్లు, నిధులు, నియామాకాలు అంటు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య చిచ్చు పెట్టి తెలంగాణా ప్రజలను మోసం చేసారని, అనేక మంది తెలంగాణా బిడ్డల ఆత్మబలిదానాల ఉసురు పోసుకున్నారని, ఆ పాపం కేసీఆర్ ను వెంటాడక తప్పదని, అదే స్థాయిలో మరో రాజకీయ కుట్రకు కేసీఆర్ విష కుట్రలు రచిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు , డివిఆర్ మూర్తి , ఎండి హుస్సేన్, సిమ్మా దుర్గారావు , వర్ధనపు శరత్ కుమార్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , వానపల్లి జ్యోతిష్ , వల్లి వెంకటేష్ , వనుం శ్రీనివాసరావు , వల్లి శ్రీనివాసరావు , వట్టి శ్రీనివాసరావు , సుంకర వెంకట భాస్కర రంగారావు , కొల్లి సత్యనారాయణ , గోలగాని శ్రీ కృష్ణుడు , గోలగాని కృష్ణవేణి , గోలగాని రమణ , మండవల్లి వెంకటేశ్వరరావు , మండవిల్లి సూరిబాబు , మండవిల్లి శంకర్ , బత్తెన రమణ , ముంగండ వెంకటేశ్వరరావు , మాసా అప్పాయమ్మ , మాసా లక్ష్మి , నాగూరి బాబీ , ఉండ్రాజు రవి నాగూరి అన్నపూర్ణ , మాసా రత్నకుమారి పాల్గొని యున్నారు.

## డాక్టర్ కంభంపాటి స్వయం ప్రకాష్ 61 వ జయంతి వేడుక



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: వేదం పట్ల, ధర్మం పట్ల నిష్ట కలిగిన డాక్టర్ కంభంపాటి స్వయం ప్రకాష్ లైంగిక విజ్ఞానాన్ని సామాన్యులకు అర్థమయ్యే రీతిలో వివరించేవారని, శాస్త్రీయ విజ్ఞానాన్ని విశ్వ వ్యాప్తం చేయాలనేది డాక్టర్ కంభంపాటి ఆశయమని వక్తలు పేర్కొన్నారు. డాక్టర్ కంభంపాటి స్వయం ప్రకాష్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రచయిత , డాక్టర్ కంభంపాటి స్వయం ప్రకాష్ 61 వ జయంతి సభ హోటల్ షెల్టాన్ సమావేశ మందిరంలో జరిగింది. జర్నలిస్టు మ్యాగజైన్ ఎడిటర్ పి.వి.కృష్ణంరాజు అధ్యక్షత వహించిన సభలో రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు, ప్రాచార్య డాక్టర్ శలాక రఘునాథశర్మ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కర్రి రామారెడ్డి, షణ్ముఖ వేదపాఠశాల నిర్వాహకుడు కప్పగంతు రామకృష్ణ, డాక్టర్ కవికొండల శ్రీనివాస్, ,స్వయం ప్రకాష్ సతీమణి, ట్రస్టు అధ్యక్షురాలు కంభంపాటి రమాదేవి,కూమార్తె డాక్టర్ కంభంపాటి లలిత, అల్లుడు డాక్టర్ రఘు, కుమారుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.కంభంపాటి స్వయం ప్రకాష్ బావమరిది శేషాచల శర్మ అతిథులకు స్వాగతం పలికారు. డాక్టర్ కంభంపాటి లలిత మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను,వారసత్వాన్ని తమ హిలియోస్ ఆసుపత్రి, డాక్టర్ లలిత మెటర్నిటీ ఇన్ ఫెర్టిలిటీ ఆసుపత్రి ద్వారా కొనసాగించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్య అతిథులను,వేద పండితులను ట్రస్టు తరుపున సత్కరించారు.కంభంపాటి స్వయం ప్రకాష్ 61 వ జయంతి ని పురస్కరించుకుని హిలియోస్ ఆసుపత్రి సహకారంతో ఉచిత ఇన్ ఫెర్టిలిటీ వైద్య శిబిరం నిర్వహించారు.

## గడప గడపకు సంక్షేమ లబ్ధి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అర్హతే ప్రామాణికంగా కులమతాలు, పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. సోమవారం 57 వ డివిజన్ 233 వ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవీ రాజారమేష్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. న్యూ ఆర్.ఆర్.పేట, సుబ్బరాజు నగర్లలో విస్తృతంగా పర్యటించి 250 గడపలను సందర్శించారు. మూడున్నరేళ్లలో అందించిన సంక్షేమాన్ని పుస్తక రూపంలో లబ్ధిదారులకు వివరించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కొల్లి ఆదిలక్ష్మి మాట్లాడుతూ జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ రైతు భరోసా, ఆసరా, వసతి దీవెన, సున్నా వడ్డీ, విద్యాదీవెన, వాహనమిత్ర పథకాలు వర్తిస్తునట్లు చెప్పారు. గంధం చిన్నారి మాట్లాడుతూ మూడున్నరేళ్లలో తమ కుటుంబానికి రూ. 9 లక్షల 60 వేల లబ్ధి చేకూరినట్లు వెల్లడించారు. మజ్జి కరుణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయవలసి వచ్చేదని, కానీ ఈ ప్రభుత్వంలో డోర్ డెలివరీ విధానంతో వ్యయప్రయాసలు తప్పాయని చెప్పుకొచ్చారు. ఆదర్శ పరిపాలన ఎలా ఉండాలో సీఎం జగన్ చేతల్లో చేసి చూపారన్నారు.తెలుగు చలనచిత్రానికి ఆస్కార్ అవార్డు వరించడం గర్వించదగ్గ విషయమని మల్లాది విష్ణు అన్నారు. కానీ నిత్యం ఏడుపే ఏడుపు కార్యక్రమాలతో నవరసాలు పండిస్తున్న చంద్రబాబుని ఆస్కార్ అవార్డుకు ఎంపిక చేయకపోవడం బాధాకరమని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, డివిజన్ కోఆర్డినేటర్ కాళ్ల ఆదినారాయణ, నాయకులు చెన్నకేశవరెడ్డి, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోవింద్, ప్రేమ్ కుమార్, ఎన్.ఎస్.ఆర్, మురళి, గౌస్య బేగం, టి.బాల, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ



నరసాపురం, మార్చి 13 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాఈ నెల 14వ తేదీ మంగళవారం మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభను పురస్కరించుకుని ఛలో మచిలీపట్నం పోస్టరును స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ గత పది సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని రాష్ట్రంలో జనసేన పార్టీ ఒక్కటే ప్రత్యామ్నాయమని ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ కు మద్దతుగా నిలవాలని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు, వీర మహిళలకు పవన్ కళ్యాణ్ అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వాతాడి కనకరాజు, వలవల నాని, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, కటకంశెట్టి సాయి, పోలిశెట్టి సాంబ, లక్కు బాబి, యడ్లపల్లి మహేష్, జడ్డు మల్లిఖార్జునరావు, కొప్పాడి కనకరాజు, గన్నాబత్తుల ప్రసాద్, యాతం మహేష్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 13 ప్రజా పాలన ప్రతినిధి బలు సుపాడు గ్రామ ఉ పసర్పంచ్ అమ్మనబోయిన సుందర రావుకి అనారోగ్య కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం ముందస్తు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మం జూరైన 3 లక్షల 20వేల రూపాయలు లబ్ధిదారునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ నియోజకవర్గ శాసన సభ సభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.


## ఘనంగా మొల్లమాంబ 583 వ జయంతి వేడుకలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 13. (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు పెద్దల ఆధ్వర్యంలో ఈ రోజు తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 583వ జయంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం మన్నెం పుల్లారెడ్డి హై స్కూల్ ఎదురుగా శాలివాహన చక్రవర్తి విగ్రహం వద్ద,తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు మరియు కుమ్మర శాలివాహన సంఘం నాయకులు మాట్లాడుతూ తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 583వ జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని.పట్టణంలో కుమ్మర శాలివాహన సోదరులందరూ ఎంతో అన్యోన్యంగా,ఐకమత్యంతో ఏ కార్యక్రమం చేసిన ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని.అందులో భాగంగా గతంలో పట్టణ ప్రధాన రహదారిపై శాలివాహన చక్రవర్తి విగ్రహన్ని ప్రతిష్టించడం జరిగిందని.ఇప్పుడున్న ప్రభుత్వం మా కులానికి కమ్యూనిటీ హాల్ కు 20 సెంట్లు స్థలాన్ని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని.అ స్థలం ఇవ్వడమే కాకుండా దాని కట్టుబడి నిమిత్తం 10 లక్షల రూపాయలు మా సంఘానికి అందిస్తామని చెప్పడం జరిగిందని.ఈ విషయంపై త్వరలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ని కలిసి ఆ నిధులు మంజూరు చెయ్యాలని కొరతమని.దాని భూమి పూజ కార్యక్రమం కూడా నిర్వహించే విధంగా మా సంఘ నాయకులు అందరూ కలిసి కృషి చేస్తామని తెలిపారు.తదనంతరం పాదచారులకు పులిహోర బజ్జి పంపిణి చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కుమ్మర శాలివాహన సంఘం నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచంలోనే అగ్ర స్థానం లో నాటు నాటు: మెగాస్టార్ చిరంజీవి



ప్రపంచంలో ఉన్న తెలుగు వారు, భారతీయులు, సినీ ప్రేమికులు ఆర్ ఆర్ ఆర్ మూవీ లోని నాటు నాటు పాట ఒరిజినల్ స్కోర్ విభాగం లో ఆస్కార్ అవార్డు గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సినీ ప్రముఖులు, అభిమానులు చిత్ర యూనిట్ కి అభినందనలు తెలుపుతున్నారు. ఈ మేరకు మెగాస్టార్ చిరంజీవి సంతోషం వ్యక్తం చేస్తూ చిత్ర యూనిట్ పై, దర్శక దిగ్గజం రాజమౌళి పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాటు నాటు ప్రపంచంలోనే అగ్ర స్థానం లో ఉంది. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కి ఆస్కార్ దక్కింది. ఎంఎం కీరవాణి, చంద్రబోస్, కాల భైరవ, రాహుల్ సిప్లిగంజ్, ప్రేమ్ రక్షిత్, తారక్, రామ్ చరణ్ లకి బెస్ట్ విషెస్ తెలిపారు. ఆస్కార్ అవార్డు ఇండియా కి ఇప్పటికే కలగా ఉండేది. కానీ ఎస్ ఎస్ రాజమౌళి విజన్, నమ్మకం, ధైర్యం అవార్డ్ ను తీసుకు వచ్చింది అని అన్నారు. బిలియన్ హృదయాలు గర్వం తో, కృతజ్ఞతతో నిండిపోయాయి అని తెలిపారు. ఆర్ఆర్ఆర్ టీమ్ లోని ప్రతి ఒక్కరికి వందనాలు అని అన్నారు. మెగాస్టార్ చేసిన పోస్ట్ వైరల్ గా మారుతోంది.

## ఎన్టీఆర్ సౌత్ ఏసియాకే గర్వం: ఆస్కార్ యాంకర్



ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డుని 'నాటు నాటు' పాట గెలుచుకుని చరిత్ర సృష్టించింది. కాగా.. ఈ వేడుక కోసం జూనియర్ ఎన్టీఆర్ – రామ్ చరణ్ ప్రత్యేక డ్రెస్ లో వెళ్లారు. పైగా ఎన్టీఆర్ చరణ్ ఆస్కార్ రెడ్ కార్పెట్‌పై నడిచి అలరించారు. ఐతే, ఈ సమయంలో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ వేడుక కోసం పులిబొమ్మతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన సూట్‌ని ఎన్టీఆర్ ధరించారు. ఆ పులిబొమ్మ కరెక్ట్‌గా ఎన్టీఆర్ భుజంపైకి వచ్చి.. డ్రెస్ పై బాగా హైలైట్ అయ్యింది. దీంతో ఆ పులి బొమ్మ పై ఆస్కార్ నిర్వాహకులు కన్ను పడింది. ఆస్కార్ యాంకర్స్ లో ఒకరు 'ఆ బొమ్మ ఎందుకు వేసుకొచ్చారు ? అని ఎన్టీఆర్ ను అడగగా.. ఎన్టీఆర్ ఆసక్తికర సమాధానం చెప్పాడు. 'ఆర్ఆర్ఆర్‌లో పులిని చూశారు కదా. నాతో పాటు అది కూడా కనిపించింది. నిజానికి, పులి.. మా భారత జాతీయ జంతువు. నేను మా దేశ సింబల్‌తో రెడ్ కార్పెట్‌పై నడవడం నాకు గొప్పగా ఉంటుంది' అని ఎన్టీఆర్ చెప్పడం అక్కడున్న వారిని బాగా ఆకట్టుకుంది. ఆ మాటకు యాంకర్ 'మిమ్మల్ని (ఎన్టీఆర్) చూస్తే సౌత్ ఏసియా మొత్తం గర్వపడుతుందని తెలిపారు.

## అరుదైన రికార్డు సృష్టించిన స్టీవెన్ స్పిల్బర్గ్



మన దేశ వ్యాప్తంగానే కాదు. ప్రపంచవ్యాప్తంగా కూడా ఆస్కార్ అవార్డుల గురించి సందడి నెలకొంది. ముఖ్యంగా మన దేశానికి మన తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కి ఆస్కార్ అవార్డు రావడం తెలుగు వారందరికీ గర్వకారణంగా మారింది. అయితే ఈ ఆస్కార్ అవార్డుల విషయంలో అమెరికన్ డైరెక్టర్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పిన విషయం ఆసక్తికరంగా మారింది. అమెరికాకు చెందిన ఫేమస్ ఫిలిం డైరెక్టర్ రైటర్ కం ప్రొడ్యూసర్ స్టీవెన్ స్పిల్బర్గ్ ఒక అరుదైన రికార్డును పేరిట లెక్కించుకున్నాడు. అదేమిటంటే దాదాపు 6 దశాబ్దాల పాటు ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు రేసులో నామినేట్ అయిన ఏకైక దర్శకుడుగా నిలిచారు. నా సుదీర్ఘమైన కెరియర్ లో స్టీవెన్ స్పిల్బర్గ్ 22 సార్లు బెస్ట్ డైరెక్టర్ అవార్డు కోసం ఆస్కార్ అకాడమీ అవార్డులకు నామినేట్ అవ్వగా అందులో మూడుసార్లు ఆయన బెస్ట్ డైరెక్టర్ అవార్డును తగ్గించుకున్నారు. ఈసారి కూడా ఆయన ది ఫాబుల్ మెన్ అనే సినిమాకి సంబంధించి బెస్ట్ డైరెక్టర్ గా నామినేట్ అయ్యారు. అయితే ఈ అవార్డు మాత్రం వేరే వారికి దక్కింది. ఈసారి ఆయన అవార్డు దక్కించుకోలేకపోయారు. హాలీవుడ్ దర్శక ధీరుడు స్టీవెన్ స్పిల్బర్గ్ ను గాడ్ ఆఫ్ మూవీస్గా అభివర్ణిస్తారు. ఎందుకంటే తన కెరీర్లో 'జురాసిక్ పార్క్' 'హుక్' 'ది టర్మినల్' 'ది పోస్ట్' వంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు ఆయన దర్శకత్వం వహించారు. నిజానికి ఇంత పేరున్న స్టీవెన్ స్పిల్బర్గ్ ఒకానొక సమయంలో తన సినిమాలో ఓ పాత్ర కోసం నటుడిని ఎంపిక చేయడం కోసం స్వయంగా భారత్కు వచ్చారు. సినిమా యూనిట్ తో ఇండియాకు వచ్చి ఆడిషన్స్ నిర్వహించారు. ఆ నటుడు మరెవరో కాదు బాలీవుడ్ విలన్ అమ్రీష్ పురి. 'ఇండియానా జోన్స్ అండ్ టెంపుల్ ఆఫ్ డూమ్' చిత్రంలో మోలా రామ్ అనే విలన్ పాత్ర కోసం భారత్కు చెందిన అమ్రీష్ పురిని ఆడిషన్స్ చేసి ఆ పాత్రకు ఎంపిక చేశారు.

## నాని టెస్టులో పాసయ్యాకే డైరెక్షన్ ఛాన్స్



కొత్త డైరెక్టర్లు కొత్త కథలతో వస్తే వెంటనే హీరో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికి కాస్త ఆలోచిస్తారు. వారిని నమ్మాలి అంటే... వాళ్ళ కథతో పాటు... అనుకున్నది అనుకున్నట్లు తీసే సత్తా కనిపించాలి. ఇక నేచురల్ స్టార్ నాని ఇద్దరు కొత్త దర్శకులకు ఛాన్స్ ఇచ్చారు. అయితే వారిలో నాని ఏమ్ చూసి దర్శకులకు ఛాన్స్ ఇచ్చారో అని అనుకుంటున్నారు. దీని గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. నాని వారికి ఛాన్స్ ఇవ్వడానికి కారణం... నాని పెట్టిన టెస్ట్ లో ఆ డైరెక్టర్స్ పాస్ అవ్వడమేనట. నాని ప్రెసెంట్ నటిస్తున్న దసరా సినిమాను దర్శకుడు సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇక నాని 30 వ సినిమాను కొత్త దర్శకుడు శౌర్యవ్ తెరకెక్కిస్తున్నారు. అయితే వీరిద్దరికీ నాని ఛాన్స్ ఇవ్వడానికి ఒక కారణం తెలుస్తుంది. నానికి మీరు కథ చెప్పే ముందు.. అని పెట్టిన టెస్ట్ లో పాస్ అయ్యారని తెలుస్తుంది. కథలో కొన్ని సీన్స్ ను నాని షూట్ చేసుకుని రమ్మన్నట్టు సమాచారం. ఆయనే ఆ దర్శకులకు కాస్త డబ్బులు ఇచ్చి... వాళ్ళు చెప్పిన సీన్స్ ను షూట్ చేసుకుని రమ్మన్నారట. అయితే నాని పెట్టిన టెస్టులో ఈ దర్శకులు పాస్ అయినట్లు తెలుస్తోంది. అందుకే వీరికి నాని చాన్స్ ఇచ్చారని సమాచారం. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన దసరా చిత్రం పీరియాడికల్ యాక్షన్ జోనర్లో తెరకెక్కింది. సుధాకర్ చెరుకూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నేచురల్ స్టార్ నాని సరసన కీర్తి సురేష్ హీరోయిన్గా చేస్తోంది. ఈ చిత్రంలో సముద్రఖని కీలక పాత్ర పోషించారు. భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈ సినిమా పాన్ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 2023 మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక నాని 30 వ సినిమాను నూతన దర్శకుడు శౌర్యవ్ దర్శకత్వం వహించనున్నాడు. నాని సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా చేస్తోంది. చూడాలి ఇక నాని నమ్మకాన్ని ఈ దర్శకులు ఎంత మేరకు నిజం చేస్తారు అని.

## రష్మిక రొమాన్స్ ఇంకా పెంచాల్సింది!



కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ కథానాయకుడిగా 'వారసుడు' సినిమాతో టాలీవుడ్లో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ అయిన సినిమా తెలుగులో పెద్దగా సక్సెస్ కాలేదు. కానీ తమిళ్ లో మాత్రం భారీ విజయం సాధించింది. అక్కడ వా'రిసు' టైటిల్ తో బాక్సాఫీస్ ని వసూళ్లతో షేక్ చేసింది. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమాని దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో విజయ్ కి జోడీగా రష్మిక మందన్న నటించింది. తాజాగా ఈసినిమాపై ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ తన రివ్యూని అందించారు. అదేంటో ఆయన మాట్లోనే... 'సినిమా బాగుంది. కానీ కథానాయిక పాత్ర ను ఇంకా బలంగా రాసుకోవడానికి అవకాశం ఉంది. సినిమాలో హీరోని పరిచయం చేసిన విధానం బాగుంది. నేటి యుగంలో ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం కోసం విజయ్ మేకర్స్ చేస్తున్న కృషిని అభినందిస్తున్నా. 2.50 గంటల సినిమాలో కథానాయిక ప్రాముఖ్యత చాలా తక్కువగా ఉంది. హీరో కుటుంబ.. వృత్తి.. రాజకీయాలకు సంబంధించిన పలు సన్నివేశాలు ఇందులో ఉన్నాయి. వాటిని చూపించినంత వరకూ ఆసక్తికరంగానే మలిచారు. అయితే వాటిని ఇంకా ట్రిమ్ చేయాలి. ఆ నిడివిలో హీరోయిన్ తో రొమాంటిక్ ట్రాక్ నడిపితే బాగుండేది. అవి సినిమాకి అస్సెట్ గా నిలిచేవి. రష్మిక కేవలం పాటలకే పరిమితమైంది. ఆమె పాత్రని మరో 15 నిమిషాలు పెంచి ఉంటే కనెక్టింగ్ బాగుండేది. మేకింగ్ పరంగా బాగా చేసారు. చెప్పాలనుకున్న విషయాన్ని సుత్తి లేకుండా చెప్పారు. ఆరకంగా వంశీ పైడిపల్లిని మెచ్చుకోవచ్చు. అక్కడక్కడా కొన్ని పొరపాట్లు అయితే దొర్లాయి. కానీ చక్కని ఫ్యామిలీ డ్రామా. ఇక విజయ్ నటన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సింది ఏమి లేదు. కోట్లాది మంది అభిమానించే స్టార్' అని తెలిపారు. పరుచూరి కొంత కాలంగా తన యూ ట్యూబ్ ఛానెల్ ద్వారా రిలీజ్ అయిన సినిమాల్ని తనదైన శైలిలో విశ్లేషిస్తున్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోల చిత్రాలతో పాటు కంటెంట్ ఉన్న ప్రతీ సినిమాకి ఆయన ఫీడ్ బ్యాక్ అందిస్తున్నారు.

## మహేష్ తో రాజమౌళి సినిమా ఎప్పటినుంచి అంటే ?



రాజమౌళి మహేష్ బాబు సినిమా పై మళ్లీ కొత్త రూమర్ ఒకటి వైరల్ అవుతుంది. ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది అంటే అంటూ షూటింగ్ కి సంబంధించి ఓ అప్ డేట్ వినిపిస్తోంది. ఆగస్టులో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభించడానికి ముహూర్తం కుదిరిందని టాక్ నడుస్తోంది. ఆగస్టు నుంచి మహేష్ – రాజమౌళి ఈ సినిమా కోసమే పూర్తిగా పని చేయబోతున్నారట. ఇక ఈ సినిమా అప్ డేట్ కోసం మహేష్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాకి సంబంధించి ఇంకా నటీనటుల ఎంపిక జరగలేదు. కాకపోతే.. ఈ సినిమా రచయిత విజయేంద్రప్రసాద్ రాసిన కథలో కథానాయకగా దీపికా పడుకోణె అయితే బాగుంటుందని మేకర్స్ ఫీల్ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇక విజయేంద్రప్రసాద్, మహేశ్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్టు రాశారట. ఆఫ్రికా బ్యాక్ డ్రాప్ లో అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఈ కథా నేపథ్యం సాగుతుందని తెలుస్తోంది. నిజంగానే మహేష్ – రాజమౌళి కలయికలో ఒక అడ్వెంచర్ థ్రిల్లర్ వస్తే కచ్చితంగా అది అన్ని వర్గాల ప్రేక్షకులను థ్రిల్ చేస్తుంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com